

# ఎల్లో సింగం
YELLOW SINGAM



డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 334 | పేజీలు 14 | వెల 4/- | శుక్రవారం 21 నవంబర్ 2025




# ఈ నెల 24 నుంచి
# రైతన్నా.. మీకోసం

- సాగులో మార్పు.. రైతు జీవితంలో మార్పు!
- ప్రతి రైతుకు జ్ఞానం.. ప్రతి పంటకు లాభం!
- శాస్త్రీయ సేద్యం.. శాశ్వతమైన లాభం!
- ప్రకృతి సేద్యం.. ఆరోగ్యంతోపాటు అదనపు ఆదాయం!
- నీటి భద్రత నుంచి ఫుడ్ ప్రాసెసింగ్ వరకూ.. రైతు భవిష్యత్తుకే ప్రాధాన్యం!
- వ్యవసాయంలో పంచ సూత్రాలపై ఏడు రోజులపాటు కార్యక్రమాలు
- అగ్రిటెక్‌పై రైతుల్లో చైతన్యం తీసుకువద్దాం
- వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు
- 10 వేలమందితో టెలీకాన్ఫరెన్స్ దిశానిర్ధేశం చేసిన సీఎం

**అమరావతి, నవంబర్ 20(ఎల్లో సింగం):**

వ్యవసాయ రంగంలో పెనుమార్పుల ద్వారా సాగును లాభసాటి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోంది. ఇందులో భాగంగా పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో ఈ నెల 24 నుంచి కార్యక్రమాలు చేపట్టనుంది. 24వ తేదీ నుంచి 29వ ప్రతీ రైతు ఇంటికి ప్రజాప్రతినిధులు, అధికారులు వెళ్లనున్నారు. డిసెంబర్ 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్ షాపులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుంబంధ రంగాలు, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొననున్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో పాటు రైతు సేవా కేంద్రాల సిబ్బంది సహా 10 వేలమందితో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నదాతల సంక్షేమం కోసం, సాగు విధానంలో తీసుకురావాల్సిన మార్పులపై ముఖ్యమంత్రి ప్రకటించిన పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించే అంశంపై టెలీకాన్ఫరెన్స్‌లో ఆయా శాఖలకు దిశానిర్ధేశం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలో క్షేత్ర స్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి మీకోసం రైతన్నా పేరుతో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ఈ కార్యక్రమంలో కీలక భూమిక పోషించనుంది. ఈ సందర్భంగా టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ....'17 నెలలుగా రైతుల్ని, వ్యవసాయాన్ని ముందుకు ముందుకెళ్తున్నాం. ఇప్పటికే అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కింద దాదాపు 46.50 లక్షల మందికి పైగా రైతులకు రెండు విడతలుగా రూ.14 వేలు జమ చేశాం. రెండు విడతల్లో కలిపి రూ.6,310 కోట్లు రైతులకు చెల్లించాం.

బిందు సేద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పొలం పిలుస్తోంది కార్యక్రమం కూడా చేపడుతున్నాం. ఇలాంటి వాటితో పాటు వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా అన్నదాతలకు మరింత మేలు చేకూర్చేలా పంచ సూత్రాలను ప్రకటించాం. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే అంశాలతో పంచ సూత్రాల విధానాన్ని చేపట్టాం. ఈ పంచసూత్రాలను ప్రతి రైతుకే కాకుండా రైతు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలి. రైతులతో పాటు పాడి రైతులు, పౌల్ట్రీ, గొర్రెల పెంపకం దారులు, ఆక్వా, ఉద్యాన, సెరీ కల్చర్ రైతలకూ అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమాన్ని రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది ముందుండి చేపట్టాలి. దీంతో పాటు వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించాలి. ప్రతి రైతు సేవా కేంద్రాల్లో యాక్షన్ ప్లాన్ చేయాలి.

### ప్రకృతి సేద్యం... అగ్రిటెక్ విధానాలతో కలిగే లాభాలు వివరించాలి

రైతులకు వ్యవసాయం గిట్టుబాటు అయ్యేలా ఆధునిక పద్ధతుల ద్వారా పంటలకు మరింత విలువ జోడించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇంటింటికీ వెళ్లి వివరించాలి. శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతుకు గిట్టుబాటు అవుతుంది. ప్రకృతి సేద్యాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నాం. దీని వల్ల భూసార రక్షణతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఇప్పటికే ఆయా ఉత్పత్తులకు సర్టిఫికేషన్‌తో పాటు ట్రేసబిలిటీ చేస్తున్నాం. రైతు బజార్లలోనూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మరింత ప్రమోట్ చేయాలి. కడపలో ప్రకృతి సాగును కూడా పరిశీలించాను... ఆ సాగు రైతులు చాలా సంతృప్తిగా ఉన్నాయి. ప్రైవేట్ ఎరువుల షాపుల కంటే గ్రోమోర్ కేంద్రాల్లోని ఎరువుల ధర తక్కువగా ఉంది. రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తే ఉత్పత్తులకు మేలు కలుగుతుంది.

రైతుల ఏ పంటలు సాగు చేశారు... వారికి ఎటువంటి సాయం కావాలనేది నేరుగా తెలుసుకోవాలి. సాగులో పురుగుమందుల వినియోగం వల్ల జరిగే నష్టాలను రైతులకు స్పష్టంగా అర్థమయ్యేలా వివరించాలి. దీంతో పాటు తక్కువ వినియోగం వల్ల కలిగే లాభాలను, సేంద్రీయ సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్ ఏ స్థాయిలో ఉందనేది వివరించాలి. పూర్తి వాటర్ మేనేజ్మెంట్ ద్వారా రిజర్వాయర్లను నింపగలిగాం. అలాగే సమర్థ నీటి నిర్వహణ, భూసార పరీక్షలు, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం ఇస్తున్న మద్దతు వంటి విషయాలను రైతులకు చెప్పాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రి అచ్చెన్నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్ విద్యార్థుల చేతిలోనే



- కష్టపడితే విజయం మీ సొంతమవుతుంది
- కష్టపడితే విజయం మీ సొంతమవుతుంది
- విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు
- 2వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో భువనేశ్వరి
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన భువనమ్మ
- విద్యార్థులతో కలిసి ఆటోలో ప్రయాణం

# నితీష్ టీంకు చంద్రబాబు శుభాకాంక్షలు

### ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ఏపీ సీఎం, మంత్రి లోకేష్

**పాట్నా, నవంబర్ 20(ఎల్లో సింగం):**

బీహార్ కొత్త ముఖ్యమంత్రిగా నితీష్ కుమార్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ వేడుకకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ సహా పలువురు బీజేపీ-జెడీయూ అగ్రనేతలతో చంద్రబాబు, లోకేష్‌లు సౌజన్యంగా కలుసుకుని ముచ్చటించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన నితీష్ కుమార్, కొత్త మంత్రివర్గానికి చంద్రబాబు తన శుభాకాంక్షలను తెలియజేశారు. "బీహార్‌లో ఎన్డీఏ నాయకత్వం ప్రజాభివృద్ధి ప్రధానంగా ముందుకు సాగాలని కోరుకుంటున్నాను" అని ఆయన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కె. రామ్మోహన్‌నాయుడు కూడా హాజరై నితీష్‌కు అభినందనలు తెలిపారు.



# గురువు దేవుడితో సమానం: నారా భువనేశ్వరి



**కుప్పం, నవంబర్ 20(ఎల్లో సింగం):**

నారా భువనేశ్వరి కుప్పం నియోజకవర్గం నుంచి మెగా డీఎస్సీ ఉపాధ్యాయులతో గురువారం సమావేశమయ్యారు. 117 మంది ఉపాధ్యాయుల ఎంపికను గర్వంగా గుర్తించి, ప్రత్యేకంగా 20 మందిని సత్కరించారు. భువనేశ్వరి ఉపాధ్యాయులకు చెప్పారు, "పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది. మీరు బోధించేది పాఠం మాత్రమే కాదువారి వ్యక్తిత్వం, విలువలను తీర్చిదిద్దే బాధ్యత మీకే ఉంది." వైసీపీ ఐదేళ్ల పాలనలో డీఎస్సీ నిర్వహణకు విఫలమైందని విమర్శిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు, లోకేష్ కృషి చేస్తున్నారని గుర్తు చేశారు.



# విద్యార్థుల చేతిలోనే దేశ భవిష్యత్




- కష్టపడితే విజయం మీ సొంతమవుతుంది
- కష్టపడితే విజయం మీ సొంతమవుతుంది
- విజన్ తో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు
- 2వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో నారా భువనేశ్వరి
- కస్తూర్భా పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన భువనేశ్వరి
- విద్యార్థులతో కలిసి ఆటోలో ప్రయాణం

**కుప్పం, నవంబర్ 20(ఎల్లో సింగం):**

క్రమశిక్షణ, పట్టుదల ఉంటే విజయం మన సొంతమవుతుందని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. దేశ భవిష్యత్ విద్యార్థుల చేతిలోనే ఉందన్నారు. పిల్లల పెంపకంలో తల్లి పాత్ర కీలకమైందని, చిన్నతనం నుంచే పిల్లలకు విలువలు నేర్పించాలని అన్నారు. 2వ రోజు కుప్పం నియోజక వర్గం పర్యటనలో భాగంగా పరమ సముద్రం గ్రామంలో నారా భువనేశ్వరి పర్యటించారు. కస్తూర్భా గాంధీ బాలికల పాఠశాల, గురుకుల పాఠశాలలను సందర్శించారు. KGBV నుంచి గురుకుల పాఠశాలకు విద్యార్థులతో కలిసి ఆటోలో ప్రయాణించారు. అనంతరం సామగుట్టపల్లిలో విలువల బడి కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు కస్తూర్భా పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొని వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడారు.

## విజయానికి షార్ట్ కట్ లేదు

పిల్లల భవిష్యత్ బాగుండాలని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారు. వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మీపై ఉంది. ఆటపాటతో పాటు కెరీర్ పైనా విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. కష్టపడకుండా విజయం రాదు. విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు. ఎన్టీఆర్ , అబ్దుల్ కలామ్, ధీరూభాయ్ అంబానీ, చంద్రబాబు వంటి వారంతా ఎంతో కష్టపడి ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. చంద్రబాబు చిన్నతనంలో 6 కిలోమీటర్లు నడిచి స్కూల్ కు వెళ్లేవారు. నాకు తల్లిదండ్రులే స్ఫూర్తి. మా నాన్న ఎంతో కష్టపడి పైకి వచ్చారు.

చిన్న వయసులో ఇంటింటికీ వెళ్లి పాలు అమ్మేవారు. ఆ తర్వాత స్కూల్ కి వెళ్లి చదువుకునే వారు. ఎంతోమంది తల్లిదండ్రులు స్థోమత లేకపోయినా వారి శక్తికి మించి పిల్లలను చదివిస్తున్నారు. వారు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని విద్యార్థులకు నారా భువనేశ్వరి సూచించారు. అలాగే విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా దృష్టి పెట్టాలని, క్రీడల్లో రాణించే విద్యార్థులకు సహాయం చేయటానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ఎప్పుడు ముందుంటుందని అన్నారు. కస్తూర్భా విద్యాలయానికి 20 కంప్యూటర్లు, నర్సింగ్ విద్యార్థులకు అవసరమైన పరికరాలు అందేలా ఏర్పాట్లు చేస్తామని నారా భువనేశ్వరి హామీ ఇచ్చారు.

## పిల్లలను విలువలతో పెంచాలి

విలువల బడి వ్యవస్థాపకులు లెనిల్‌ని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక భాధ్యత నేర్పించి బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ బడులను ఏర్పాటు చేయడం గొప్ప విషయం. నా చిన్నతనంలో స్కూల్లో మోరల్ సైన్స్ ఒక సబ్జెక్ట్‌గా ఉండేది. ఇప్పుడు మళ్లీ పాఠశాలల్లో ఆ సబ్జెక్ట్ తీసుకొచ్చిన మంత్రి నారా లోకేష్‌కు నా అభినందనలు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు క్లోజ్ అనే బోర్డులు పెట్టడం చాలా సంతోషదాయకం. నేటి సమాజంలో విలువలు తగ్గిపోతున్నాయి. టెక్నాలజీని చెడు కోసం ఉపయోగిస్తున్నారు. పిల్లల పెంపకంలో తల్లుల పాత్ర కీలకమైంది. చిన్నతనంలోనే విలువలు, సంస్కారం నేర్పాలి. పిల్లల ఆసక్తి గమనించి అందులో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. నారా లోకేష్ ప్రజాసేవలో బిజీగా ఉండటంలో మా మనుమడు దేవాన్ష్ చదువు, క్రీడల విషయాలు బ్రాహ్మణినే స్వయంగా చూసుకుంటుంది. అప్పట్లో చంద్రబాబు రాజకీయాల్లో బిజీగా ఉండటంతో లోకేష్ పెంపకం బాధ్యత తానే తీసుకున్నానని నారా భువనేశ్వరి తెలిపారు.














# కృష్ణమ్మకు భువనమ్మ జలహారతి

**కుప్పం, నవంబర్ 20(ఎల్లో సింగం):**
కుప్పం పర్యటనలో రెండో రోజు గురువారం గుత్తార్లపల్లిలో జలహారతి కార్యక్రమంలో సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పాల్గొన్నారు. శ్రీ ప్రసన్న చౌడేశ్వరమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హంద్రీనీవా ద్వారా కుప్పానికి కృష్ణా జలాలు తరలింపుపై సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా కుప్పం ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. "మా మాటగా చెప్పు భువనమ్మ".. అనే ప్లకార్డులతో భువనేశ్వరికి కుప్పం మహిళలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ కృష్ణమ్మకు చీర, సారె అందించడం తన పూర్వ జన్మ సుకృతమన్నారు. కుప్పంలో ఇలా శ్రీశైలం నుంచి వచ్చిన కృష్ణా జలాలను చూడడం తన జన్మలో మర్చిపోలేని అనుభూతిని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో మహిళలు తరలి వచ్చారు.

# 22, 23 తేదీల్లో సీఎం పుట్టపర్తి పర్యనట

**- రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతితో కలిసి సాయి శతజయంత్యుత్సవాలకు హాజరు**

**అమరావతి, నవంబర్ 20(ఎల్లో సింగం):**
భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంత్యుత్సవాలు రాష్ట్ర ప్రభుత్వ సారథ్యంలో జరుగుతున్న నేపథ్యంలో.. సీఎం చంద్రబాబు 22, 23 తేదీల్లో పుట్టపర్తిలో పర్యటించనున్నారు. 22న ఉదయం 8.15కి విజయవాడ నుంచి బయలుదేరి పుట్టపర్తికి వెళ్లనున్న సీఎం చంద్రబాబు.. 10.30కు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు స్వాగతం పలుకుతారు. 11 గంటలకు ప్రశాంతి నిలయంలో రాష్ట్రపతి ముర్ముతో కలిసి భగవాన్ సత్యసాయి శతజయంత్యుత్సవాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 12.20 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయంలో రాష్ట్రపతి ముర్ముకు వీడ్కోలు పలికి.. 3.50కు ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు స్వాగతం పలుకుతారు. సాయంత్రం 4 గంటలకు శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవానికి ఉప రాష్ట్రపతితో కలిసి సీఎం చంద్రబాబు హాజరవుతారు. రాత్రికి పుట్టపర్తిలోనే బసచేయనున్న ముఖ్యమంత్రి.. 23న ఆదివారం 9 గంటలకు శ్రీ సత్యసాయి శతజయంత్యుత్సవాల్లో పాల్గొంటారు. అనంతరం పుట్టపర్తినుంచి బయల్దేరి మద్యాహ్నం 1 గంటకు ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి చేరుకోనున్నారు.

# కుప్పంలో నారా భువనేశ్వరి ప్రజాదర్బార్

**- ప్రజల మన్ననలు, సమస్యల పరిష్కారానికి భరోసా**



**కుప్పం, నవంబర్ 20(ఎల్లో సింగం):**
కుప్పం పర్యటన రెండో రోజు కార్యక్రమంలో భాగంగా నారా భువనేశ్వరి శాంతిపురంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. స్థానిక ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఆమె, ప్రతి సమస్యను ప్రత్యేకంగా పరిశీలించి పరిష్కారం వైపు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు మర్యాద పూర్వకంగా భువనేశ్వరిని కలుసుకుని వివిధ అభ్యర్థనలు వినిపించారు. కుప్పం ప్రజలకు ఎల్లప్పుడూ అండగా, తోడుగా నిలుస్తానని ఆమె పునరుద్ఘాటించారు. స్వచ్ఛ భారత్ అవార్డులు గెలుచుకొని నియోజకవర్గానికి గర్వకారణమైన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. అలాగే దయాళ్ శ్రవణ్ ఫౌండేషన్ స్పాన్సర్ చేసిన వినికిడి పరికరాలను ప్రయోజనదారులకు పంపిణీ చేశారు.




# కుప్పం ఏరియా ఆసుపత్రిని సందర్శించిన భువనమ్మ

**- సేవా ప్రమాణాలపై సమగ్ర సమీక్ష**
**- రోగులకు అందుతున్న ఉచిత సేవలపై వివరాలు**



**కుప్పం, నవంబర్ 20(ఎల్లో సింగం):**
కుప్పం పర్యటనలో భాగంగా నారా భువనేశ్వరి స్థానిక ఏరియా హాస్పిటల్‌ను సందర్శించి అందిస్తున్న వైద్య సేవలను సమీక్షించారు. రోగులకు అందిస్తున్న ఉచిత సేవల వివరాలను వైద్య బృందం నుంచి తెలుసుకుని, అవసరాలపై మరింత స్పష్టత కోరారు. హాస్పిటల్ వాతావరణం ఇంటి వంటి పరిశుభ్రంగా, ఆత్మీయంగా ఉండాలని సూచించిన ఆమె, చికిత్స కోసం వచ్చే ప్రతి రోగిని ప్రేమతో, సహానుభూతితో చూడాలని వైద్య సిబ్బందికి ప్రత్యేకంగా సూచించారు. ప్రజల ఆరోగ్యమే ప్రధానమని, సేవాభావం హాస్పిటల్ ప్రతి మూలలో ప్రతిబింబించాలని ఆమె ఈ సందర్భంగా అన్నారు.



# ఇఫీ వేదికపై బాలయ్యకు అరుదైన గౌరవం

**- 50 ఏళ్ల సినీ ప్రస్థానానికి ఘన సత్కారం**



**హిందూపూర్, నవంబర్ 20(ఎల్లో సింగం):**
హిందూపూర్ ఎమ్మెల్యే, అగ్రనటుడు నందమూరి బాలకృష్ణ మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. గోవాలో గురువారం అట్టహాసంగా ప్రారంభమైన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (IFFI- ఇఫీ) వేదికపై బాలకృష్ణకు విశేష సత్కారం లభించింది. గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు, కేంద్ర సమాచార-ప్రసారశాఖ సహాయ మంత్రి ఎల్. మురుగన్, గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కలిసి బాలకృష్ణను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందించారు. నటుడిగా సువర్ణ 50 ఏళ్ల ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ప్రతిష్ఠాత్మక గౌరవం ఆయనకు దక్కడం ప్రత్యేకతగా నిలిచింది. ఈ నెల 28 వరకు కొనసాగనున్న ఇఫీ వేడుకల్లో, 50 ఏళ్ల సినీ ప్రయాణం పూర్తి చేసిన సూపర్‌స్టార్ రజనీకాంత్ కూడా సమారోహంగా సత్కారం పొందనున్నారు. సన్మానం అనంతరం బాలకృష్ణ భావోద్వేగంగా మాట్లాడారు. "ఎన్టీఆర్-బసవతారకం దంపతులకు జన్మించడం నా అదృష్టం. నా సినీ ప్రయాణంలో నా భార్య వసుంధర ఇచ్చిన మద్దతు అపారమైనది," అని అన్నారు. "సినిమాల్లోకి వచ్చి 50 ఏళ్లు అవుతున్నాయి.. కానీ అసలు వయసు మాత్రం అడగొద్దు," అంటూ చమత్కరించి నవ్వులు పూయించారు. నటనలో తన ప్రయాణం ఇంకా మరింత విస్తృతంగా కొనసాగుతుందన్నారు. అలాగే తండ్రి ఎన్టీఆర్ నట-రాజకీయ జీవితం, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి స్థాపనకు ఉన్న భావోద్వేగ నేపథ్యాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

# శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## వేదమంత్రోచ్ఛరణల మధ్య సంప్రదాయబద్ధంగా ప్రత్యేక దర్శనం





**చంద్రగిరి, నవంబర్ 20(ఎల్లో సింగం ప్రతినిధి):**
భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం సాయంత్రం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. రాష్ట్రపతి రాక సందర్భంగా ఆలయ పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేయగా, ఆలయం ప్రవేశద్వారంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్, దేవాదాయ శాఖ కార్యదర్శి హరి జవహర్ లాల్, కలెక్టర్ ఎస్. వేంకటేశ్వర్, ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, జేఈవో వి. వీరబ్రహ్మం, సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ తదితర అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య రాష్ట్రపతిని సంప్రదాయబద్ధంగా ఆశీర్వదించి ఆలయ గర్భగుడి వైపు తీసుకువెళ్లారు. రాష్ట్రపతి మొదటగా ధ్వజస్తంభాన్ని దర్శించి మొక్కులు చెల్లించారు. అనంతరం శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక దర్శనం నిర్వహించగా, రాష్ట్రపతి కాసేపు అమ్మవారి సన్నిధిలో నిలిచి ప్రార్థనలు చేశారు. దర్శనం అనంతరం ఆశీర్వాద మండపంలో మంత్రి ఆనం, టిటిడి ఈవో రాష్ట్రపతికి అమ్మవారి ప్రసాదాలు, శేష వస్త్రం, అమ్మవారి చిత్రపటాలను అందజేశారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం రాష్ట్రపతికి పూర్ణకుంభంతో ఘన సత్కారం నిర్వహించబడింది.
రాష్ట్రపతి తిరుచానూరులోని దర్శనం అనంతరం తిరుమలకు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భారీ భద్రతా ఏర్పాట్లు కొనసాగించగా, దర్శన కార్యక్రమం ఎటువంటి అంతరాయం లేకుండా సాగిందని అధికారులు తెలిపారు.

# శ్రీవారి సేవలో మంత్రి అచ్చెన్నాయుడు దంపతులు







**తిరుమల (ఎల్లో సింగం ప్రతినిధి)**
తిరుమల శ్రీవారిని ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దంపతులు దర్శించుకున్నారు. గురువారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. తితిదే అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో అచ్చెన్న దంపతులకు పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నక్కలపల్లి శివాలయాన్ని దర్శించుకున్న జర్నలిస్టులు

### -స్వామి వారి దర్శనం అనంతరం మీడియా మిత్రులకు తీర్థప్రసాదాలు, సన్మానం

**నక్కలపల్లి, నవంబర్ 20 (ఎల్లో సింగం ప్రతినిధి)**



చిట్వేల్ మండలంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ భవాని శంకర స్వామి వారి దేవస్థానం (శివాలయం) లో ఈరోజు పలువురు జర్నలిస్టులు స్వామి వారిని దర్శించుకున్నారు. పవిత్ర కార్తీక మాసం సందర్భంగా శివాలయాన్ని సందర్శించిన మీడియా ప్రతినిధులకు ఆలయ కమిటీ తరపున స్వాగతం లభించింది. జర్నలిస్టులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఆవరణలో కొంత సమయం గడిపిన జర్నలిస్టులు, ఆలయ అభివృద్ధి, కార్తీక మాసంలో జరుగుతున్న సేవా కార్యక్రమాల గురించి ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడారు.

**-సన్మానం కార్యక్రమం**
ఆలయ దర్శనం అనంతరం జర్నలిస్టులందరికీ ప్రత్యేక సన్మానం ఏర్పాటు చేశారు. ఆలయ ప్రముఖుడు మద్దిన చంద్రమోహన్ నాయుడు ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలో నిరంతరం కష్టపడుతూ, ప్రజలకు సత్యాలను తెలియజేస్తున్న జర్నలిస్టుల సేవలు అభినందనీయమని చంద్ర మోహన్ నాయుడు అన్నారు. ఆలయ అభివృద్ధికి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు మీడియా మిత్రులు అందిస్తున్న సహకారాన్ని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. అనంతరం జర్నలిస్టులందరికీ శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదమును మద్దిన చంద్రమోహన్ నాయుడు స్వయంగా అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా రైల్వే కోడూరు డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు

**చిట్వేల్ నవంబర్ 20 ఎల్లో సింగం ప్రతినిధి**



రైల్వే కోడూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం. భాస్కర్ రెడ్డి గారి అధ్యక్షతన గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో గ్రంథాలయ పితామహుడు యస్. ఆర్. రంగనాథన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. తదుపరి జరిగిన సభలో ప్రిన్సిపాల్ డాక్టర్ యం. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ "గ్రంథాలయం ఒక జ్ఞాననిధి. ఒక మంచి పుస్తకం వందమంది స్నేహితులంతటి తోడ్పాటు ఇస్తుంది. విద్యార్థులు క్రమం తప్పకుండా గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలి. పుస్తక పఠనంతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు" అని సూచించారు. గ్రంథపాలకుడు శ్రీ కె. సురేష్ మాట్లాడుతూ, గ్రంథాలయ ఉద్యమ ప్రారంభం నుంచి నేటి వరకు జరిగిన అభివృద్ధిని వివరించారు. డిజిటల్ గ్రంథాలయం కూడా అందుబాటులో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రమేష్, కెమిస్ట్రీ లెక్చరర్ కె. పి. కృష్ణమూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి దాసరి మోషే, ఫిజికల్ డైరెక్టర్ కుమారి ఏ. శ్రావణి, అధ్యాపకులు డాక్టర్ జి. శ్రీనివాసులు, డాక్టర్ ఇ. ప్రేమలత, డాక్టర్ జి. శివయ్య, వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంపై తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్న

# జగన్ మానసపత్రిక సాక్షి: మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం

- ●సాక్షిలో ప్రచురిస్తున్న వార్తలు పూర్తిగా కల్పితం
- ●అభివృద్ధికి అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతో అసత్య ప్రచారం
- ●ప్రజల తీర్పు అంగీకరించలేని జగన్ మీడియా దుర్వినియోగం చేస్తున్నాడు
- ●కూటమి ప్రభుత్వం పారదర్శక పరిపాలనతో ముందుకు సాగుతోంది
- ●అవాస్తవాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం విఫలమవుతుంది



**అమరావతి, ఎల్లో సింగం**

కూటమి ప్రభుత్వంపై అవాస్తవ ప్రచారానికి జగన్ చేతిలో ఉన్న మానసపత్రిక సాక్షి వేదికగా మారిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు అభివృద్ధి, పారదర్శకత, స్థిరత కోసం కూటమి ప్రభుత్వానికి స్పష్టమైన మద్దతు ఇచ్చినప్పటికీ, ఆ వాస్తవాన్ని అంగీకరించలేని జగన్ తప్పుడు కథనాలు సృష్టిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి విమర్శించారు. అభివృద్ధి పయనాన్ని వేగంగా ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం దిశా నిర్దేశక నిర్ణయాలు తీసుకుంటుండగా, దానికి అడ్డుకట్ట వేయాలన్న ఉద్దేశ్యంతో కుట్రపూరితమైన కథనాలను ప్రచురించడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. సాక్షిలో ప్రచురించిన అన్నదాత దుఃకీభవ ు కర్షకుడిని మోసం చేసిన బాబు సర్కార్ అను వార్త పూర్తిగా కల్పితమని, కూటమి ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీయాలన్న లక్ష్యంతో చేపట్టిన అసత్య ప్రచారంగా మంత్రి అభివర్ణించారు. ప్రజలు ప్రతీ విషయాన్ని గమనిస్తున్నారని, ఇటువంటి అవాస్తవాలకు మళ్లీ నమ్మకం పలుకరించబోరని అచ్చెన్నాయుడు గారు స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం, యువతకు అవకాశాల సృష్టి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, దారితప్పించే ప్రయత్నాలు ఏవైనా ప్రజల తీర్పు ముందర నిలబడలేవని మంత్రి హెచ్చరించారు.

**అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్‌పై సూపర్ సిక్స్ హామీ అమలు**

సాక్షి యాజమాన్యం ప్రచురించిన వార్త పూర్తి అవాస్తమని తెలుపుతూ ,ప్రస్తుత ప్రభుత్వం రైతన్నలకు చేదోడుగా ఉంటూ మరింత సేవలు అందిస్తు కర్షకుల మన్ననలు పొందుతున్నదని తెలిపారు .ముందుగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం గురించి తెలియచేస్తూ రైతాంగానికి సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీకి అనుగుణముగా భూ యజమానులు మరియు అటవీ భూమి సాగుదారులకు ఇప్పటివరకు 2025-26 ఆర్థిక సంవత్సరము రెండువిడతలలో (ఖరీఫ్ మరియు రబీ సీజన్ లకు) పీఎం కిసాన్ లబ్దితో కలిపి అర్హత గల ప్రతి రైతుకు రు.14,000/- ఇవ్వడం జరిగిందని,మిగిలిన రు.6000/- మూడవ విడతలో ఇవ్వడం ద్వారా ఏడాదికి 20000/- సాయం అందుతుందని తెలిపారు. ఈ పథకం కింద 46.86 లక్షల భూయజమానులు మరియు అటవీ భూమి సాగుదారు రైతు కుటుం బాలకు రు.6309.44 కోట్లను అందించింది. ( పీఎం కిసాన్ పథకం కింద రు.1623.60 కోట్లతో కలిపి) రాష్ట్రములోని అర్హులైన భూమిలేని సాగుదారులందరికీ పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపు నుండి సంవత్సరానికి రు.20000/- చొప్పున ఆర్థిక సహాయం అందించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నది అని, ఈ పంట ప్రక్రియ పూర్తి అవ్వగానే కౌలు రైతుల అర్హతను ధృవీకరించి రెండువిడతలలో లబ్ధి అందజేయడం జరుగుతుందని తెలిపారు.

**ప్రాథమిక వ్యవసాయ రంగంలో దేశంలోనే ఏపీ ముందువరుసలో**

ఈ 17 నెలల కాలంలో సూపర్ సిక్స్ పథకాలను పూర్తిగా నెరవేరుస్తూ ప్రాథమిక వ్యవసాయ రంగంలోని వ్యవసాయము , ఆక్వా కల్చర్ ,ఉద్యాన ,పట్టు శాఖలలో,పశు పోషణ , పాల ఉత్పత్తి , మాంసం ఉత్పత్తిలో ప్రగతి చూపటంలో మన రాష్ట్రం దేశంలోనే ముందువరుసలో ఉన్నామని తెలుపుతూ, ఇవన్నీ చేస్తూనే విత్తు నుంచి విక్రయం వరకు రైతులకు మద్దతుగా నిలుస్తున్నది కూటమి ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఇన్పుట్ సబ్సిడీ విషయములో కూటమి కూటమి ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఇన్పుట్ సబ్సిడీ విషయములో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రు.310 కోట్ల మేర అందించడం జరిగింది .మో%శీ%త (%వీశీత్ష్ము%) తుఫానుకు నష్టబోయిన 3.26 లక్షల మంది రైతులకు రు.390 కోట్ల రూపాయలు పరిహారం చెల్లించబోతున్నాం అని తెలిపారు. పంటలభీమా విషయంలో పి యం ఫసల్ బీమా యోజన , వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని అమలు చేస్తూ,మామిడి పంటను కూడా మొదటిసారిగా భీమా పరిధిలోకి తేవటం జరిగిందని తెలిపారు .భీమా పొందడానికి పంటకు జరిగిన నష్టాన్ని అంచనా నమోదు చేయటానికి , దిగుబడుల వివరాలను తెలుసుకునేందుకు శాటిలైట్ టెక్నాలజీ ఉపయోగిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుల నుంచి రు.15,955/- కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసి ,కేవలం 24 నుండి 48 గంటలలోపు చెల్లించామని తెలిపారు . వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ ధరల వ్యత్యాసం ఏర్పడినప్పుడు మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా సరైన మద్దతు ఇవ్వడం ,రైతు బజార్లు ,మార్కెట్ సౌకర్యాలను విస్తృత పరచటం చేయడం జరిగిందని తెలిపారు.

**నల్ల బర్లీ, ఉల్లి, తోతాపురి మామిడి, కోకో %-% ప్రత్యక్ష మద్దతు**

నల్ల బర్లీ పొగాకు మార్కెట్ ధరల విషయములో సమస్యలు ఏర్పడినప్పుడు ,రాష్ట్ర ప్రభుత్వం ?273 కోట్ల నిధులను కేటాయించి 12 వేల మంది రైతుల నుండి 19.77 మిలియన్ కిలోల నల్ల బర్లీ పొగాకును కొనుగోలు చేయటం జరిగిందని, అదేవిధముగా ఉల్లి ధరల విషయంలో 30 వేల రైతులకు హెక్టారుకు ? 50000/- చొప్పున చెల్లించామని, తోతాపురి మామిడి విషయములో 5 లక్షల మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడిని కంపెనీల ద్వారా కొనుగోలు చేయించి మామిడిని కంపెనీల ద్వారా కొనుగోలు చేయించి కిలోకు ?4 చొప్పున 51 వేల మంది రైతులకు ?173 కోట్లు ప్రయోజనం చేకూర్చటం జరిగింది. కోకో రైతులకు కిలోకు అదనంగా ?50/- చెల్లించి ,2358 మెట్రిక్ టన్నుల కోకో బీన్స్ కంపెనీల ద్వారా కొనుగోలు చేసి 4 వేల మంది రైతులకు 12 కోట్లు మేలు చేయటం జరిగిందని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయం సాగులో దేశంలోనే మన రాష్ట్రంను ముందు వరసలో ఉంచి ,ఆదర్శంగా నిలిచాం.వ్యవసాయ యాంత్రీకరణ విషయంలో గత ప్రభుత్వము పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తే ప్రస్తుత ప్రభుత్వము 2025-26 సంవత్సరములో ?164.158 కోట్ల రాయితీతో పనిముట్ల పంపిణీ ,?80 కోట్ల రాయితీ నిధులతో 80% రాయితీపై 1000 కిసాన్ డ్రోన్ లను ఇవ్వబోతున్నాం. గత ప్రభుత్వం పక్కన పెట్టిన భూసార పరీక్షలు మళ్ళీ మొదలు పెట్టి ,6 లక్షలకు పైగా భూసార పరీక్షలు నిర్వహించి 3.5 లక్షల మందికి సాయిల్ హెల్త్ కార్డులు జారీ చేయడం జరిగింది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నాకూడా పథకాలను అందించడంలో ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఆచరణలో చూపుతూ రైతు సంక్షేమంపై మా చిత్తశుద్ధిని నిరూపించడం జరిగింది. రైతులు వారి వ్యవసాయం లాభసాటిగా మారేలా ,రైతులను ఆర్థిక భరోసా పెంచేలా పంచ సూత్రాల విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించాం . సాగునీటి భద్రత కల్పించటం ,డిమాండ్ ఆధారిత పంటల సాగు, సాగుకు సాంకేతికను జోడించే అగ్రిటెక్ విధానం , ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా ఆహార శుద్ధి మరియు పంటల ధర విషయంలో మద్దతు ఇవ్వడం ద్వారా రైతులను బలోపేతం చేయబోతున్నాం. రైతుల విషయంలో తక్కువ కాలములోనే వివిధ రైతాంగ సమస్యలు అధిగమించి, రైతులకు నిరంతరం సేవలు అందిస్తూ వారిని వికాసం వైపు తీసుకువెళ్తున్నాం అని మంత్రి అచ్చెన్నాయుడు తెలియజేశారు.

---

## .గ్రంథాలయాలను పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేయాలి : యార్లగడ్డ



**గన్నవరం, ఎల్లో సింగం**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రంధాలయాలు అన్నిటిని డిజిటలైజేషన్ చేసి గ్రంధాలయాల్లో నిక్షిప్తమైన విజ్ఞానాన్ని యువతకు అందుబాటులోకి తేవాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం మధ్యాహ్నం గన్నవరం గ్రేడ్-1 గ్రంథాలయంలో జరిగిన గ్రంధాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరావు మాట్లాడుతూ గ్రంథాలయాలను పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేయటం ద్వారా గ్రంధాలయాల్లోని విలువైన సంపదను భావి భారత పౌరులకు అందించగలుగుతామన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో గ్రంధాలయానికి వచ్చే పాఠకుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని దీని నివారించేందుకు డిజిటల్జైజేషన్ ఒక్కటే మార్గం అన్నారు. స్వతంత్ర ఉద్యమ కాలంలో ఉద్యమాల విశేషాలను ప్రజల చేరవేసి, వారిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించేందుకు గ్రంధాలయాలు ఎంతగానో ఉపయోగపడేవన్నారు. 2000 సంవత్సరం వరకు గ్రంధాలయాలకు పాఠకుల ఆదరణ బాగుండేదని అనంతరం సాంకేతిక పరిజ్ఞాన ఉపందుకోవటంతో గ్రంధాలయాల మనుగడ ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు అందరూ శాసనసభ ఆవరణలోని గ్రంధాలయానికి వెళ్లి సీనియర్ నాయకుల ప్రసంగాలను తెలుసుకోవాలని ఎన్.డి.ఏ ఎమ్మెల్యేల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించినట్లు యార్లగడ్డ తెలిపారు. గ్రంధాలయాలకు పూర్వవైభవం తెచ్చేందుకు మంత్రి నారా లోకేష్ తగు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ నర్రా సీతారామారావు, గన్నవరం ఇన్చార్జి సర్పంచ్ పాలడుగు నాని, మండల తెలుగుదేశం అధ్యక్షులు గూడపాటి తులసిమోహన్, ఎంపిటిసిలు పడమట రంగారావు, మద్దినేని వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు బోడపాటి రవి, జాస్తి విజయభూషణ్ కుమార్, మేడేపల్లి రమ, మోర్ల నాగబాబు, అన్నే హరికృష్ణ, గ్రంధాలయ అధికారి కే. నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

---

## కుష్టు వ్యాధిపై కేజీబీవీ విద్యార్థినులకు అవగాహన

**-చిట్వేల్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శిబిరం - వ్యక్తిగత పరిశుభ్రతపై వైద్య సిబ్బంది సూచన**




**చిట్వేల్, నవంబర్ 20: ఎల్లో సింగం ప్రతినిధి**

చిట్వేల్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ఆధ్వర్యంలో లెప్రసీ (కుష్టు వ్యాధి) గుర్తింపు, నివారణపై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.కేజీబీవీ ప్రిన్సిపాల్ జె. తులసి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పీహెచ్‌సీ వైద్య అధికారి డాక్టర్ అన్సారీ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది విద్యార్థినులకు లెప్రసీ వ్యాధి లక్షణాలను వివరంగా తెలియజేశారు.

**-లక్షణాలను గుర్తించాలి:**

విద్యార్థినులకు స్పర్శ లేని మచ్చలు,పోడాలు వంటి లక్షణాల గురించి వివరించి, అటువంటి మార్పులు ఏవైనా కనిపిస్తే వాటిని ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. సకాలంలో గుర్తిస్తే కుష్టు వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు.అదేవిధంగా, విద్యార్థినులకు వ్యక్తిగత పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించి, ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. ముఖ్యంగా చలికాలంలో పాటించాల్సిన నియమాలు, తీసుకోవలసిన జాగ్రత్తల విద్యార్థినులకు వ్యక్తిగత పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించి, ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. ముఖ్యంగా చలికాలంలో పాటించాల్సిన నియమాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కూడా సూచనలు చేశారు.విద్యార్థినులకు ఏవైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే, వెంటనే పీహెచ్‌సీకి వచ్చి డాక్టర్ వద్ద పరీక్షలు చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని పీహెచ్‌సీ వైద్యులు ప్రిన్సిపాల్ జె. తులసికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్య అధికారి డాక్టర్ అన్సారీ, కేజీబీవీ ప్రిన్సిపాల్ జె. తులసి, ఎంపీహెచ్ఈఓ విజయ్‌కుమార్,ధనలక్ష్మి , పీహెచ్ఎన్ విజయకుమారి, హెల్త్ సూపర్‌వైజర్ ఇస్మాయిల్ బాషా సహా ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# డీకేపల్లి ట్యాంక్ బండ్ చెరువు వద్దకు జల హారతి ఇవ్వడం నా పూర్వజన్మ సుకృతం నారా భువనేశ్వరి





**కుప్పం, నవంబర్ 20/ ఏల్లో సింగం**

కుప్పం పర్యటనలో రెండవ రోజు కార్యక్రమం కొనసాగిస్తున్న నారా భువనేశ్వరి తమనివాసంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన నారా భువనేశ్వరి కుప్పం ట్యాంక్ -గుత్తర్లపల్లి రోడ్ మార్గంగా డి కే పల్లి ట్యాంక్ వద్ద జలహారతి చేయడం జరిగింది అనంతరం కొత్త ఎన్టీఆర్ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ అనంతరం కొత్త ఎన్టీఆర్ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంతో పాటుకేజీబీవీ పాఠశాల పరమసముద్రం విద్యార్థులతో ముఖాముఖిలో భాగంగావిద్యార్థులతో కలిసి భోజనం చేసి తరువాతమధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఫ్లవర్ మార్కెట్ సమీపంలోని చాయ్ రస్తా' ప్రారంభించి మళ్లీ వెనువెంటనేసమగుట్టపల్లి జడ్పీ హైస్కూల్లో 'విలువలబడి కార్యక్రమాన్ని పాల్గొన్నాని చివరగానియోజకవర్గంలోని నూతన డి ఎస్ సి ఉపాధ్యాయులు, ఎన్.టి.ఆర్ ట్రస్ట్ డి ఎస్ సి కోచింగ్ అభ్యర్థులతో ముచ్చటించడం జరిగింది .

## ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని ఘనంగా సత్కరించిన క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులు



అనంతపురం

రానున్న సార్వత్రిక ఎన్నికలలో పదవ క్లస్టర్ నందు అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తామని నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘ నగర అధ్యక్షుడు, పదవ ఇంచార్జ్ కాయగూరల శ్రీధర్ తెలిపారు. అనంతపురం నియోజకవర్గ 10వ క్లస్టర్ ఇంచార్జ్ గా తనను నియమించినందుకు అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు శ్రీధర్ కృతజ్ఞతలు తెలియజేశారు. 10వ డివిజన్ యూనిట్, కో యూనిట్, బూత్ కమిటీ సభ్యులతో కలిసి అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ గారిని అర్బన్ టిడిపి కార్యాలయం నందు ఘనంగా సత్కరించారు. తనకు ఈ అవకాశం కల్పించిన శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ గారికి శ్రీధర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతుల అభివృద్ధే సహకార పరపతి సంఘాల లక్ష్యం

## నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ల వెంకట గోపాల కృష్ణారావు

### రంగన్నగూడెంలో నేతాజీ సహకార సంఘం, రైతులు, అధికారులు, ప్రజా ప్రతినిధులతో అవగాహన సదస్సు

గ్రామాలలో రైతుల అభివృద్ధే ధ్యేయంగా వ్యవసాయ సహకార పరపతి సంఘాలు పనిచేయాలని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనల మేరకు ఈరోజు సాయంత్రం రంగన్నగూడెంలోని కమ్యూనిటీ హాల్ లో శ్రీ నేతాజీ వ్యవసాయ సహకార పరపతి సంఘం పిఎసిఎస్ అధ్యక్షులు కనకవల్లి శేషగిరిరావు అధ్యక్షతన సంఘం పరిధిలోని రంగన్నగూడెం, సింగన్నగూడెం, కోడూరుపాడు, ఉమామహేశ్వరపురం, శోభనాద్రి పురం గ్రామాల రైతులతో అధికారులు మరియు ప్రజా ప్రతినిధులతో రైతు అవగాహన సదస్సు నిర్వహించి సంఘం పరిధిలో ఇస్తున్న వ్యవసాయ రుణాలు అమలు చేస్తున్న పథకాలపై పూర్తిగా చర్చించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సదస్సులో అతిథిగా పాల్గొన్న నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ 1978లో ఆళ్ళ రామయ్య గారి దాతృత్వంతో ప్రారంభమైన శ్రీ నేతాజీ వ్యవసాయ సహకార పరపతి సంఘం 20 కోట్ల టర్నోవర్ తో 892 మంది సభ్యులతో 536 మంది రుణ గ్రహీతలతో మండలంలోనే అగ్రభాగాన ఉందని, రైతులకు రైతునేస్తం, కర్షకమిత్ర పంట రుణాల విషయంలో జాప్యం జరగకుండా రుణాలకు కావలసిన పత్రాలను ఒక చెక్ లిస్టు ద్వారా ముందే ఖాతాదారులకు తెలియజేసి రుణాలు త్వరగా మంజూరు చేయడానికి కృషి చేయాలని పిఎసిఎస్ సిబ్బందికి మరియు సహకార శాఖ అధికారులకు సూచించారు.హనుమాన్ జంక్షన్ కేడిసిసి బ్యాంకు మేనేజర్ యు.అవినాష్ మాట్లాడుతూ కమర్షియల్ బ్యాంకులకు దీటుగా వ్యవసాయదారులకు




రైతు నేస్తం ద్వారా ఎకరానికి 8 లక్షల వరకు రుణం ఇస్తున్నామని ఇవే కాకుండా బంగారు రుణాలు, నాణ్యమైన ఎరువులు రైతులకు అందిస్తున్నామని సభ్యులు రుణానికి సంబంధించి పత్రాలు ఇచ్చిన వారం రోజుల్లోనే జాప్యం లేకుండా రుణాలు మంజూరు చేస్తామని రైతులు సహకార సంఘంలో తమ డిపాజిట్లను కూడా వేసి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ అవగాహన సదస్సులో పిఎసిఎస్ అధ్యక్షులు కనకవల్లి శేషగిరిరావు, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎంపిసిఎస్ అధ్యక్షులు మొవ్వ శ్రీనివాసరావు, పిఎసిఎస్ బోర్డు సభ్యులు గండి శ్రీనివాసరావు, సముద్రాల రామయ్య, పిఎసిఎస్ కార్యదర్శి కసుకుర్తి వరలక్ష్మి, కెడిసిసి బ్యాంకు సూపర్వైజర్ షేక్.నజీర్, రైతు ప్రముఖులు ముద్వా కృష్ణారావు, కొల్లి శ్రీనివాసరావు, జాలిపర్తి సీతారామయ్య, కసుకుర్తి కృష్ణారావు, కొలుసు గంగాజలం తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా( ఎల్లో సింగం ప్రతినిధి :**

అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ఆన్నారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ చిల్డ్రన్స్ పార్క్ వద్ద అన్నపూర్ణ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని, అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. గత 2 సంవత్సరాలనుండి ప్రతి అమావాస్య, పౌర్ణమి రోజు నాడు అన్నపూర్ణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో తాటిపల్లి.శంకర్ బాబు, కొదుమురి శ్రీనివాస్, కంభంపాటి రమేష్, గునపాటి.ఆనంద్, జీవీ, సంకా. శ్రీనివాసరావు, అయిత.ప్రకాశ్,శ్రీనివాస్,అత్తులూరి.ఉమ,వీరభద్రం,దారా.రమేష్,సత్యనారాయ ణ,సాంబశివరావు,కనకేశ్వరావు,రోజా,రాము,ఆనంద్,సాగర్,మహేష్,హరి,సురే ష్,శ్రీనివాస్, నాగేశ్వరావు మరియు పురప్రముఖులు పాల్గొన్నారు

# వీఆర్ఏ సమస్యల పరిష్కారంపై సీఐటీయూ ఆందోళన

## -ప్రభుత్వ హామీలు అమలు చేయాలని డిమాండ్ - తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

**చిట్యేల్, నవంబర్ 20 ఎల్లో సింగం ప్రతినిధి**

గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ) ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో చిట్యేల్ మండల రెవెన్యూ కార్యాలయం (తహసీల్దార్ కార్యాలయం) ఆవరణలో గురువారం వీఆర్ఏలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.

**-ప్రభుత్వ హామీల అమలుకు డిమాండ్**

ఆందోళనకారులు మాట్లాడుతూ, ప్రభుత్వ హామీలను తక్షణమే అమలు చేయాలని, సేవా నిబంధనలను (సర్వీస్ రూల్స్) పారదర్శకంగా రూపొందించాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు మరియు ఇతర సౌకర్యాల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. వీఆర్ఏలు ఫీల్డ్ స్థాయిలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ, గ్రామ స్థాయిలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని నాయకులు ఈ సందర్భంగా వివరించారు.

**-తహసీల్దార్‌కు వినతిపత్రం**

ఆందోళన అనంతరం, వీఆర్ఏల ప్రతినిధుల బృందం తహసీల్దార్‌ను కలిసి తమ సమస్యలపై సమగ్ర వివరాలతో కూడిన వినతిపత్రం ను అందజేశారు. వీఆర్ఏలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, క్షేత్ర స్థాయిలో వారి పని భారాన్ని వివరించారు. వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు వారికి భరోసా ఇచ్చినట్లు నాయకులు మీడియాకు వెల్లడించారు.



-ఈ నిరసన కార్యక్రమంలో:

సిహెచ్. చంద్రశేఖర్ (వీఆర్ఏల సంఘం అధ్యక్షులు)కొరముట్ల సుధాకర్ (వీఆర్ఏ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి)పందికాళ్ళ మణి (వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి)మరియు పెద్ద సంఖ్యలో గ్రామ సేవకులు, గ్రామ సహాయకులు పాల్గొన్నారు

## రెండు ఎన్కౌంటర్ లో స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించిన ఏపీ డిజిపి హరీష్ కుమార్ గుప్తా



**రంపచోడవరం నవంబర్ 20 ఎల్లో సింగం (ప్రతినిధి):**

మారేడుమిల్లి ఎన్కౌంటర్ సంబంధించి ఈరోజు రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా రంపచోడవరం విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ రెండు రోజుల ఆపరేషన్ సంభవ్ లో 13 మంది మావోయిస్టులు మృతి చెందారు, సుమారు 50 మందిని అరెస్టు చేశాం..ఇద్దరు ప్రధాన మావోయిస్టులు హిడ్మా, టెక్ శంకర్ లు ఎన్కౌంటర్ చేయడం మా ప్రధాన సక్సెస్..

2026 మార్చి లోపు మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్రం టార్గెట్ ఇచ్చింది..

ఈ ఏడాది జూన్ లో ఒక ఎన్ కౌంటర్ చేశాం.

మావోయిస్టులు లొంగిపోవాలని అప్పుడే హెచ్చరించాము.

ఆపరేషన్ సంభవ్ ఇంకా కొనసాగిస్తాం.

దేవ్ జీ ప్రస్తుతం మా అదుపులో లేదు

ఏపీని మావోయిస్టు రహిత రాష్ట్రంగా మారుస్తాం

మావోయిస్టులు షెల్టర్ కోసం జనంలోకి వచ్చారు.

ఎన్కౌంటర్ ఘటనల తో ప్రజలెవరూ భయాందోళన చెందవద్దు..

# మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ని కలిసిన నూతన ఏజీపీ అడ్డగాళ్ల వెంకటేశ్వర్లు



నంద్యాల ( ఎల్లో సింగం ప్రతినిధి)

నంద్యాల : నూతనంగా అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ) గా నియమితులైన అడ్డగాళ్ల వెంకటేశ్వర్లు ఈరోజు మర్యాదపూర్వకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారిని నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నందు కలవడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ముందుగా నూతనంగా ఏజీపీ గా నియమితులైన అడ్డగాళ్ల వెంకటేశ్వర్లు కి అభినందనలు తెలిపారు , ఆయన తన విధి నిర్వహణలో న్యాయవ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకమని మంత్రి ఫరూక్ తెలిపారు. అనంతరం అడ్డగాళ్ల వెంకటేశ్వర్లు కు నియామక పత్రాన్ని అందజేయడం జరిగిందిఈ సందర్భంగా అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అడ్డగాళ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... తనకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో, సమర్థవంతంగా నిర్వహిస్తానని, ప్రభుత్వం యొక్క ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి అడ్వకేట్ రామచంద్రరావు, నంద్యాల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హుస్సేన్ భాష, పిపి రాజేశ్వర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, గొల్ల జయకృష్ణ, రఘు ప్రకాష్, వైవి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఉచిత సేవా యజ్ఞానికి అంతర్జాతీయ మన్ననలు : ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

## ఎమ్మెల్యే యార్లగడ్డ చేతుల మీదగా మమతల పందిరికి కి గౌరవ సత్కారం...

బాపులపాడు, ( ఎల్లో సింగం ప్రతినిధి)




గ్రామ స్థాయి నుండి ప్రారంభమైన మమతల పందిరి సేవా సమితి, నేడు అంతర్జాతీయ స్థాయి గుర్తింపును అందుకుంది. సేవను ధ్యేయంగా తీసుకుని ప్రయాణం ప్రారంభించిన ఈ సంస్థ, ఇంటర్నెట్‌ను వేదికగా చేసుకుని వేలాది మందికి సహాయం చేయడంలో అగ్రగామిగా నిలిచింది.ఒక చిన్న గ్రామంలో మొదలైన సేవా పయనం, పట్టణాలను దాటి, దేశాన్ని దాటి, విదేశాల్లో ఉన్న మన తెలుగు సంస్థ (తానా) దృష్టిని ఆకర్షించడం విశేషం. మమతల పందిరి సేవా సమితి వ్యవస్థాపకులు లంక రమేష్ అమెరికా తానా ప్రతినిధులు ప్రత్యేక సన్మానం చేయడం మమతల పందిరి చేసిన సేవలకు లభించిన గొప్ప గౌరవం.ఈ సన్మాన కార్యక్రమం మన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సమక్షంలో వీరవల్లి గ్రామం లో ఎంతో ఘనంగా నిర్వహించబడింది. సేవా పథంలో ఎన్నో అడ్డంకులను జయిస్తూ ముందుకు సాగుతున్న లంక రమేష్ కి ఇది మరొక గుర్తింపు అని, ఈ గౌరవం ఆయన సేవా స్ఫూర్తికి కొత్త దిశను ఇవ్వాలని. చిన్న గ్రామం నుండి ప్రారంభమైన మమతల పందిరి ప్రయాణం అంతర్జాతీయ స్థాయి కి ఎదగడం అది మన వీరవల్లి గ్రామం నుండి మొదలు పెట్టింది అవడం ఎంతో సంతోషం గర్వంగా ఉంది అని ఎమ్మెల్యే వెంకట్రావు అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా లంక రమేష్ మాట్లాడుతూ..., సేవ అంటే కేవలం ఒకరి జీవితాన్ని మార్చడం మాత్రమే కాదని, వేల మందిలో వెలుగు నింపగల శక్తి అని. ఇప్పటివరకు మమతల పందిరి సాధించిన విజయాలు సేవా దృక్పథంలో కొంత దూరానికి చేర్చినా, ఇంకా మిగిలిన ప్రయాణం పెద్దదేనని, ఆ ప్రయాణం ప్రేమ, నమ్మకం, తోటి వారి సహకారంతోనే పురోగమిస్తుందన్నారు.సామాజిక సేవలో మరింత విస్తరించే విధంగా త్వరలో ప్రారంభిచబోయే అనాథ శరణాలయం పనులకు ఈ సన్మానం ఉత్సాహం నింపిందని, తనలో కొత్త నిబద్ధతను కలిగించిందని కూడా లంక రమేష్ పేర్కొన్నారు. గ్రామం నుండి రాష్ట్రానికి, రాష్ట్రం నుండి దేశానికి, దేశం నుండి విదేశాల దాకా గుర్తింపు పొందిన ఈ పయనంలో ప్రజలు చూపిన అభిమానమే తన బలం అని భావోద్వేగంతో తెలిపారు.ఎంతో మంది%ఔ% ఎన్నో జీవితాలు%ఔ% ఎన్నో హృదయాలలో వెలుగు నింపిన ఈ సేవా సంస్థ, పయనిస్తోన్న ప్రతి దారిలో తోటి వారి ప్రేమ, మద్దతే పెద్ద బలం. ఇకపై కూడా ఆశించేది, మీ ప్రేమ, మీ ప్రోత్సాహమేనని లంకా రమేష్ తెలియచేసారుమన గ్రూప్ చేస్తున్న సేవలను “తానా అసోసియేషన్” వరకు తీసుకు వెళ్ళడం లో సహాయం చేసిన శ్రీ కలపాల రాజబాబు కి, తానా అసోసియేషన్ కి, వీరవల్లి గ్రామ ప్రజలకు, మమతల పందిరి సభ్యులకు మరియు పోషకులకు ప్రత్యేక కృతజ్ఞతలను లంకా రమేష్ తెలియచేసారు.

# వైద్యుల సూచనలతో పశుపోషణ లాభదాయకం : యార్లగడ్డ

బాపులపాడు, ( ఎల్లో సింగం ప్రతినిధి)





పశువుల పోషణ లాభసాటిగా ఉండాలంటే వైద్యుల సూచనలను, సలహాలను పాటించాలని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పశుపోషకులకు సూచించారు. మండల కేంద్రమైన బాపులపాడు లో పశుసంవర్ధక శాఖ, స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మెగా పశువైద్య శిబిరాన్ని గురువారం ఉదయం ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా గోవులకు గోపూజ చేసిన అనంతరం ఆయన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..., పశు పోషణ మన ప్రాంతంలో వారసత్వంగా వచ్చిందని, రైతులకు వ్యవసాయంతో పాటు పశుపోషణ ద్వారా అదనపు ఆదాయం వచ్చేదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పశుపోషణ భారంగా మారిందని పేర్కొన్న ఆయన వైద్యుల సూచనలు పాటించి పశు పోషణను లాభసాటిగా మార్చుకోవచ్చన్నారు. వట్టి పోయిన పశువులను కబేళాకు విక్రయించకుండా సరైన వైద్య చికిత్స చేయిస్తే మళ్లీ గర్భధారణ చేసే అవకాశం ఉందన్నారు. గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు కూటమి నాయకులతోపాటు పశువైద్యులు సైతం తమవంతు కృషి చేయాలని కోరారు. మూగజీవాలకు వైద్యం చేయటం ఎంతో పుణ్య కార్యక్రమముగా యార్లగడ్డ పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గం రెండు జిల్లాల పరిధిలో ఉండటంతో పాలనాపరంగా ఇబ్బందికరంగా మారిందన్నరు. గన్నవరం నియోజకవర్గంలో సొంత నిధులతో సర్వే చేయించగా, మెజార్టీ ప్రజల అభిప్రాయం మేరకు గన్నవరం నియోజకవర్గంలోని నాలుగు మండలాలను ఎన్టీఆర్ జిల్లాలో కలపాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేందుకు మైక్రో ఫిల్టర్ల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బాపులపాడు పశు వైద్యశాలను మెరక చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేయగా వెంటనే స్పందించిన యార్లగడ్డ మండల పరిషత్ నిధులతో మెరక పనులు చేపట్టాలని ఆదేశించారు. నిర్వాహకులను ఈ సందర్భంగా యార్లగడ్డ అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమల శెట్టి రమేష్ బాబు మండల టిడిపి అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, స్రవంతి ట్రస్ట్ చైర్మన్ వీరమాచనేని సత్యప్రసాద్, ఉపసర్పంచ్ దుట్టా శ్రీమన్నారాయణ, టిడిపి నాయకులు వేములపల్లి శ్రీనివాసరావు, ఆళ్ళ గోపాలకృష్ణ, కొమ్మారెడ్డి రాజేష్, మూల్పూరి సాయి కళ్యాణి, మొవ్వ వెంకటేశ్వరరావు, అట్లూరి శ్రీను, మొవ్వ వేణుగోపాల్, చిన్నాల చిన్నా, కడవకొల్లు రాజేష్, తాడిశెట్టి శ్రీను, షేక్ సత్తార్, మున్నంగి బాబురావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశు సంవర్తక శాఖ జెడి ఎన్ నరసింహులు నేతృత్వంలో డిడి చంద్రమోహన్, ఏడీలు ఎం. బాలకృష్ణారావు, ప్రమీలారాణి, పశు వైద్యులు మల్లిబాబు, అభిలాష్, రేవతి తదితరులు పశువులకు వైద్య చికత్సలు చేసి ఉచితం గా మందులు అందచేశారు. కార్యక్రమం అనంతరం ఇటీవల అనారోగ్యానికి గురైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తూమాటి ప్రసాదరావును ఎమ్మెల్యే యార్లడ్డ పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పశు వైద్య శిబిరం ప్రారంభించడానికి బాపులపాడు వచ్చిన యార్లగడ్డకు గ్రామ ప్రధాన రహదారి పొడవునా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. జాతీయ రహదారిపై బాపులపాడు రోడ్డు నుండి వైద్య శిబిరం జరిగే పశు వైద్యశాల వరకు రహదారి పై మహిళలు హారతులతో స్వాగతం పలికారు.

# వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ స్టాపింగ్ కోసం డిఆర్ఎంకు వినతి పత్రం





నందలూరు నవంబర్ 20,(ఎల్లో సింగం ప్రతినిధి)

నందలూరు రైల్వే స్టేషన్‌లో తిరుపతి-కాచిగూడ మధ్య నడిచే వెంకటాద్రి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు స్టాపింగ్ ఇవ్వాలంటూ దక్షిణ మధ్య రైల్వే గుంటకల్ డివిజనల్ మేనేజర్ సురేష్ కుమార్ గుప్తా కు నందలూరు మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మరియు నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తరఫున వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూవెంకటాద్రి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ నందలూరులో ఆగితే ఈ ప్రాంత ప్రజలకు,విద్యార్థులకు,ఉద్యోగస్తులకు, ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.రైల్వే ప్రయాణం మరింత సౌకర్యవంతమవుతుందని, తిరుపతి మరియు హైదరాబాద్ దిశగా వెళ్లే వారికి ఇది పెద్ద సదుపాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నరసింహస్వామి ఆధ్వర్యంలో డిఆర్ఎంను శాలువాతో సన్మానించి,అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.వినతిపై స్పందించిన డివిజనల్ మేనేజర్ వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ స్టాపింగ్ విషయాన్ని పరిశీలిస్తాము అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు, సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



విజయనగరం :: ఎల్లో సింగం న్యూస్

విజయనగరం జిల్లా కలెక్టరేట్ లో జరిగే సమీక్షలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సి కమిషన్ చైర్మన్ శ్రీ కె.ఎస్.జవహర్ , జిల్లా పరిషత్ అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు .



విజయనగరం :: ఎల్లో సింగం న్యూస్

విజయనగరం పట్టణం, పూల్ బాగ్ కోలనీ మంగళవీధి (ప్రేమ సమాజం వెనుక వైపు) ప్రాంతంలో గల “ప్రభుత్వ అంధుల రెసిడెన్షియల్ పాఠశాల” ను ఈరోజు విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సందర్శించడం జరిగింది. అనంతరం విద్యార్థులకు అవసరైన సదుపాయాల కల్పన మరియు సమస్యల పరిష్కారం కొరకు ప్రిన్సిపాల్ గారు మరియు ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు దృష్టికి వచ్చిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కారం చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మరియు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది.

## కేంద్ర ప్రభుత్వ నిధులతో జరిగే పనుల్లో

# నాణ్యత లోపించిన, పర్యవేక్షణ లేకపోయినా కఠిన చర్యలు - నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల ఎల్లో సింగం

కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతున్న పనుల్లో నాణ్యత లోపించిన, పర్యవేక్షణ కరువైన సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని, నాణ్యత లోపంగా పనులు చేసే కాంట్రాక్టును కూడా బ్లాక్ లిస్టులో ఉంచుతామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, నంద్యాల జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ (దిశా) కమిటీ అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి శబరి హెచ్చరించారు.
గురువారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అధ్యక్షతన, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పర్యవేక్షణలో నంద్యాల దిశా కమిటీ (జిల్లా అభివృద్ధి సమన్వయ, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పర్యవేక్షణలో నంద్యాల దిశా కమిటీ (జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర అభివృద్ధికి నిధులు రాబట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంత శ్రామిస్తున్నారో ఎంపీలుగా మాకు తెలుస్తోంది. అన్ని శాఖల అధికారులు వీటిని గమనించి మన నంద్యాల జిల్లాకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు దుర్వినియోగం కాకుండా, నిరంతర పనుల పర్యవేక్షణ, నాణ్యతప్రమాణాలు పాటిస్తూ, సకాలంలో పనులు కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. మనకు కేంద్రం ఇచ్చిన నిధులు సకాలంలో ఖర్చు చేస్తే ఇంకా ఎక్కువ నిధులు వచ్చేందుకు అవకాశం ఉందని ఇది అధికారులు గుర్తించి పనులు చేయాలని ఆమె కోరారు. అన్ని శాఖల అధికారుల మధ్య సమన్వయం ఎంతో అవసరం అన్నారు. దిశా సమావేశంకు జాతీయ రహదారుల అధికారులు రాకపోవడం పట్ల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎక్కువ ఫిర్యాదులు ఆ రెండు శాఖల నుంచే వస్తున్నాయని జిల్లా కలెక్టర్ ద్వారా త్వరలో ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల అధికారులతో ఈ నెలాఖర్ లోనే సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. 82 కేంద్ర ప్రభుత్వ పథకాలపై దిశా సమావేశంలో సమీక్షా నిర్వహించినట్లు ఆమె వివరించారు. నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధికి అన్ని శాఖల, అధికారుల సహకారం ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి , డిప్యూటీ సి ఈ ఓ సుబ్బారెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, రాష్ట్రస్థాయి దిశా కమిటీ మెంబర్ లు నూకల సుస్మిత, పవన్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, యల్లాల బాబు, నంద్యాల జిల్లాస్థాయి దిశా కమిటీ మెంబర్ లు డాక్టర్ పి. బాబన్, డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, డిఆర్ఓ రామునాయక్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లులందరూ సమన్వయంతో మెలగాలి

## ఆటో డ్రైవర్లను సమన్వయపరిచిన పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

ఆటో డ్రైవర్లంతా సమన్వయంతో మెలగాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. గురువారం పార్వతీపురం లో గల టిడిపి కార్యాలయంలో సీతానగరం మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్లు తమకు ఎదురైన సమస్యను ఎమ్మెల్యే విజయచంద్రకు విన్నవించుకున్నారు. ఈ మేరకు సీతానగరం ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ గ్రామంలో గల లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద పి.చాకరాపల్లి, అజ్జాడ గ్రామాలకు చెందిన ఆటో డ్రైవర్లు ఏర్పాటు చేసుకున్న ఆటో స్టాండ్ వద్ద మా ఆటోలను నిలపవద్దని అంటున్నారని, దీనివల్ల మా జీవనాధారం పోతుందని అన్నారు. స్థానికంగా ఏర్పాటు చేసుకున్న స్టాండ్ లో మా ఆటోలను కూడా ఆ ప్రాంతంలో నిలుపుదల చేయడానికి అనుమతి ఇవ్వాలని వారిని కోరినా ఒప్పుకోవడం లేదని, దీనికి మీరే పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే విజయచంద్రను సీతానగరం మండల కేంద్ర ఆటో డ్రైవర్లు కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల అంతా సోదర భావంతో ఉండాలని, మీరంతా ఐక్యంగా ఉండాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ విషయంపై మీరు ఆందోళన చెందవద్దని, సంబంధిత అధికారులతో మాట్లాడి మీకు న్యాయం జరిగే విధంగా చూసుకుంటానని అన్నారు. ప్రతి ఆటో డ్రైవర్ కు కూటమి ప్రభుత్వం 15000 రూపాయలు చొప్పున మీ అకౌంట్లో జమ చేసిందని, ఇది మంచి శుభ పరిణామమేనని అన్నారు. మీరంతా ఏకతాటిపై నడిచి బేధాభిప్రాయాలు లేకుండా సమన్వయ పరుచుకొని అందరూ బాగుపడాలని అన్నారు. ఆటో డ్రైవర్లు అందరూ కష్టజీవులే అని, మీలో మీరు లేనిపోని అపోహలకు పోకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా మీ వాహనాలు నడుపుకొని తద్వారా మీ కుటుంబాలను పోషించుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే ఇచ్చిన హామీతో స్థానిక ఆటో డ్రైవర్లు అంతా ఆనందం వ్యక్తం చేశారు.

# దళారులను నమ్మవద్దు - నేరుగా కేంద్రాలకు ధాన్యం తరలించండి

## రైతుల మదుపులకు ప్రభుత్వం బలమైన తోడ్పాటు

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యం : మాజీ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి మండలం మెట్టవలస గ్రామంలో నియోజకవర్గ స్థాయి అన్నదాత సుఖీభవ%–%పీఎం కిసాన్ రెండో విడత పంపిణీ కార్యక్రమం బుధవారం వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ డెవలప్‌మెంట్ సుజయ్ కృష్ణ రంగారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం ముందంజలో ఉందని, ఎన్ని ఇబ్బందులు ఉన్నా రైతులకు మద్దతుగా నిలుస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు.నియోజకవర్గంలోని 35,054 మంది రైతుల ఖాతాల్లో మొత్తం రూ.23.79 కోట్లు జమ అయ్యాయని, ఒక్కొక్కరి ఖాతాలో రూ.7,000 చొప్పున రెండో విడత నిధులు చేరినట్లు తెలిపారు. ఈ నిధులను రైతులు తమ మదుపులకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రైతులను అన్ని విధాలా ఆదుకోవడానికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని, వాటిని పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించబడినట్లు గుర్తుచేస్తూ, రైతులు దళారులను నమ్మవద్దని, నేరుగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. రైతులు ధాన్యం విక్రయించిన వెంటనే వారి ఖాతాల్లో మొత్తాలు జమ అవుతున్నాయని తెలిపారు.రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే ప్రజా ప్రతినిధులు లేదా అధికారులు దృష్టికి తీసుకొస్తే పరిష్కార చర్యలు వెంటనే తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం రైతులకు నిధుల చెక్కులను అందజేశారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నర్సుపల్లి వెంకటనాయుడు, మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్, ఎడిఏ మధుసూధనరావు, వ్యవసాయ శాఖాధికారి మజ్జి సామ్ సుందర్, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ రౌతు రామమూర్తి నాయుడు, టీడీపీ నాయకులు వాసిరెడ్డి సత్యనారాయణ, అల్లాడ భాస్కరరావు, పువ్వల మాధవరావు, నాలుగు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## తానా ఫౌండేషన్ విస్తృత సేవల ద్వారా అందరికి అదర్శంగా నిలుస్తోన్న ప్రవాసంధ్రులు...






బాపులపాడుఎల్లో సింగం

మండలం వీరవల్లి గ్రామంలో తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 30 లక్షల రూపాయలు విలువ చేసే స్పేయిర్లు, టార్పాలిన్ , పేదలకు దుప్పట్లు, క్రీడాకారులకు వాలీబాల్ కిట్లు మంత్రి వాసంశెట్టి సుభాష్ , ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు , కలెక్టర్ బాలాజీ చేతుల మీదుగా ఈరోజు ఉదయం పంపిణీ చేశారు. తానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 24లక్షల రూపాయలతో 10 గ్రామాలకు చెందిన 800 మంది రైతులకు టార్పాలిన్ 100 మంది రైతులు పవర్ స్పేయిర్లుతో వాటికి సెప్టీ కిట్స్ అందజేశారు. చలిని తట్టుకునేందుకు 100 మంది గ్రామస్తులకు దుప్పట్లు పంపిణీ చేశారు. విద్యార్థులు అటలు అడుకునేందుకు 2 లక్షలు రూపాయలు విలువచేసే వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు.రైల్వే స్టేషన్ వద్ద నూతన బోరు నిర్మాణం కోసం లక్ష రూపాయలు పంచాయతీ సర్పంచ్ పిల్లా అనిత కు అందజేశారు.అనంతరం తానా సేవలు గురించి వారు ప్రసంగిస్తూ వ్యవసాయం పై అధారపడి జీవిస్తున్న అన్నదాతలకు పెట్టుబడి ఖర్చులు పెరిగిపోయి ఇబ్బందలు పడుతున్న వారిపై అదనంగా పడే భారాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో తానా ఫౌండేషన్ ముందుకు రావడం అభినందనీయం అన్నారు. అమెరికాలో స్థిరపడిన మన ప్రవాసుంధ్రులు తన సంపాదించిన కొంత భాగాన్ని తమ జన్మభూమిని మరిచిపోకుండా అభివృద్ధి కోసం సాయం చేయడం అనందంగా ఉందని మన అందరి తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది రైతులు, కూటమి పార్టీ నేతలు, కార్యకర్తులు వీరవల్లి తో పాటు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు, క్రీడాకారులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో తానా అధికార ప్రతినిధి కలపాల శ్రీధర్ (రాజబాబు) , %ూవీజ% చైర్మన్ గూడవల్లి నరసింహారావు ,నాగార్జున సాగర్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు ,టీడీపీ రాష్ట్ర నాయకులు గుండపనేని ఉమావరప్రసాద్ సర్పంచ్ పిల్లా అనిత , గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎంపీటీసీ అమృతపల్లి సూర్యనారాయణ, ఉప సర్పంచ్ లంక అజయ్ ,తెలుగు యువత జిల్లా కార్యదర్శి మండాది రవీంద్ర, మండల పార్టీ అధ్యక్షుడు దయాలు రాజేశ్వరరావు,చిరుమావిళ్ల సూర్యనారాయణ, మూల్పూరి సాయికల్యాణి పలువురు పాల్గొన్నారు

# శిరివెళ్ళలో ఘనంగా హిందూ సమ్మేళనం

## సనాతన సంస్కృతి శోభతో విరజిమ్మిన మహాసభ








శిరివెళ్ళ మండలం, ( ఎల్లో సింగం ప్రతినిధి )

**శిరివెళ్ళ మండలం ఆధ్యాత్మిక ప్రకాశంతో కళకళలాడింది.**

హిందూ ఐక్యత , సనాతన విలువలు , సంస్కృతి పరంపరలను ప్రజల మధ్య విస్తరించాలని సంకల్పంతో ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం అత్యంత వైభవంగా , ఆధ్యాత్మిక వాతావరణంలో , అనేక భావాల ఏకతను వ్యక్తం చేస్తూ జరిగింది. ఈ సమ్మేళనం కోసం మండలంలోని ప్రతి గ్రామం నుండి తరలివచ్చిన హిందూ బంధువులతో సభ ప్రాంగణం నిండిపోయి , హరిద్వని %-% ఓంకార - గోవింద నామలతో నినాదాలతో పవిత్రతను సంతరించుకుంది.

**ప్రారంభంలోని సాంస్కృతిక వైభవం**

చిన్నారులు ప్రదర్శించిన కోలాటం కలుస్తాం అందరిని ముగ్ధలను చేయగా సమ్మేళనం ప్రాంగణం మొత్తం శోభాయమానమైంది.

రంగురంగుల దుస్తులు , సంప్రదాయ నృత్య అడుగులు , రాగ %-% తాళాల మేళవింపు వేదికను కళా %-% సంస్కృతుల కేంద్రంగా మార్చాయి.

చిన్నారుల ఉత్సాహం అక్కడున్న ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుని సభకు ఒక ఉత్సాహభరిత ఆరంభాన్ని ఇచ్చింది.

**ఆధ్యాత్మిక ప్రారంభం...**

వివేకానంద స్వామి చిత్రపటానికి పూలమాల %-% జ్యోతి ప్రజ్వలన సభ ఆధ్యాత్మిక దిశలో నడిచేలా , స్వామి వివేకానంద స్వామి చిత్రపటానికి పూలమాల వేసి ,అనంతరం జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనతో ధర్మరక్షణ , జ్ఞానప్రాప్తి , సమాజంలో ఐక్యత అనే సంకల్పాలను ప్రతిబింబించే విధంగా సదస్సు ముందుకు సాగింది. వివేకానంద జీవన స్ఫూర్తిని స్మరించుకుంటూ , ఉత్తిష్ఠత జాగ్రత అనే ఆయన నినాదాన్ని వేదిక పునరుద్ఘాటించింది.

ముఖ్య అతిథుల ఆధ్యాత్మిక సందేశాలు , ఉపన్యాసాలు...

శ్రీశ్రీశ్రీ విరజానంద స్వాముల ప్రవచనం – ధర్మం మన బలం వేదికను శోభాయమానం చేసిన శ్రీశ్రీశ్రీ విరజానంద స్వాములు హిందూ ధర్మ గొప్పతనాన్ని , సేవా పరమార్ధాన్ని , మన సంస్కృతిలోని సహన శక్తులను భావోద్వేగంగా వివరించారు.

సమాజాన్ని ఉద్ధరించుట కోసం ప్రతి హిందువు చేయాల్సిన బాధ్యతలను గుర్తుచేసి , యువత ధార్మికతను కాపాడుకోవాలని సూచించారు.

కాదరాబాద్ డాక్టర్ ఉదయ్ శంకర్ గారి ప్రసంగం %-% సంస్కృతి , ఆరోగ్యం , సేవలకు కలయిక

డాక్టర్ ఉదయ శంకర్ సమాజ ఆరోగ్య పరిరక్షణ నుండి ఆధ్యాత్మిక ఆరోగ్య శక్తి వరకు అనేక అంశాలను తన ప్రసంగంలో చర్చించారు.

సనాతన సంస్కృతి అనేది కేవలం పండుగల సమాహారం కాదు , అది జీవన విధానం అని , మన సంప్రదాయాలు మన మనసుకు , కుటుంబాలకు , సమాజానికి బలం ఇస్తాయని తెలిపారు.

అధ్యక్షుడు నాగేళ్ల నాగరాజు ప్రసంగం %-% యువతను సంస్కృతికి మరింత దగ్గరగా...

సభాధ్యక్షుడు నాగేళ్ల నాగరాజు గారు హాజరైన వేలాది ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... హిందూ సనాతన విలువల పరిరక్షణ , యువతను భక్తి %-% సేవా మార్గంలో నడిపించడం , గ్రామాల్లో ధర్మచైతన్యం కలిగించడం వంటి అంశాలపై స్పష్టంగా మాట్లాడారు. ఈ ప్రసంగం సభలో ఆనందాన్ని , ఉత్తేజాన్ని నింపింది. ఆయన మాటల్లో ఉన్న పౌరాణిక ఉదాహరణలు , ఆధునిక సమస్యలకు ఆధ్యాత్మిక పరిష్కారాలు ప్రేక్షకుల్లో ప్రశంసలు అందుకున్నాయి.

గ్రామాలన్నింటి నుండి తరలి రాగా సమ్మేళనం కిటకిటలాడింది

శిరివెళ్ళ మండలంలోని ప్రతి గ్రామం నుండి వృద్ధులు , మహిళలు , యువత , చిన్నారులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.

సనాతన ధర్మ పట్ల ప్రజల్లో ఉన్న భక్తి , ఐక్యత ఈ సమ్మేళనం ద్వారా బహిర్గతమైంది.

మన ధర్మం %-% మన గర్వం అని పలుకుతూ వచ్చిన ప్రజల్లో అపారమైన ఆనందం కనిపించింది.

సమ్మేళనం కోసం చేసిన ఏర్పాట్లు ప్రశంసనీయం...

కమిటీ సభ్యులు సమ్మేళన విజయానికి కోసం చేసిన ఏర్పాట్లు ప్రత్యేకంగా నిలిచాయి.

వేదిక నిర్మాణం , సౌండ్ సిస్టమ్ , చిన్నారుల కోసం ప్రత్యేక విభాగాలు , పౌరాణిక ప్రదర్శన ప్రాంతాలు , తాగునీరు , ఆహారం ఏర్పాటు , వాహనాల పార్కింగ్ , వృద్ధులకు సహాయ బృందాలు , మొత్తం కార్యక్రమం సజావుగా , శ్రద్ధగా సాగడానికి కమిటీ సభ్యులు ముందు నుంచే ప్రతి అంశంలో శ్రమించారు.

యువత సేవా దృక్పథం కార్యక్రమానికి మరింత అందాన్ని తీసుకువచ్చింది.

ధర్మతత్వం , భక్తి , ఐక్యతా సందేశాలతో ముగింపు..

ఆధ్యాత్మికత నిండి సాగిన కార్యక్రమాలు , సాంస్కృతిక ప్రదర్శనలు , గురువుల ఉపన్యాసాలు , భక్తులతో నిండిన ప్రాంగణం ప్రతి ఒక్కరినీ ధర్మ మార్గంలో ముందుకు నడిపించేలా ప్రేరేపించాయి.

ప్రతి ఒక్కరి సహకారంతో , భక్తి %-% నిబద్ధతలతో హిందూ సమ్మేళనం విజయవంతంగా ముగిసింది.

# విద్యార్థుల్లో ప్రాథమిక నైపుణ్యాలు మరింతగా పెంపొందించాలి

## కొట్టిశ. లక్ష్మిశపేట పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ.. 2 కూర్మినాయుడు



రాజాం వంగర. ఎల్లో సింగం

విద్యార్థుల్లో ప్రాథమిక నైపుణ్యాలను మరింతగా పెంపొందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని వంగర మండల విద్యాశాఖ అధికారి ..2 మీసాల. కూర్మి నాయుడు సూచించారు. గురువారం ఆయన కొట్టిశ,లక్ష్మీపేట గ్రామాల్లో గల ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ముందుగా ఆయన ఆయా పాఠశాలల పరిసరాలను ,పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం ప్రతి తరగతికి వెళ్లి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. సందర్భంగా కూర్మినాయుడు మాట్లాడుతూ విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు మరింతగా పెంపొందించడానికి ఉపాధ్యాయుల కృషి చేయాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు విద్యార్థుల్లో ప్రాథమిక నైపుణ్యాలు పెంపొందించడానికి జిల్లా డైట్ విద్యార్థులు మండలంలోని పాఠశాలకు ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ ( ఎఫ్ ఎల్ ఎన్ ) పై పరిశీలించనున్నారని, ఈ నేపథ్యంలో విద్యార్థులను మరింతగా తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయులు సంసిద్ధత కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొట్టిశ, లక్ష్మీపేట ప్రధానోపాధ్యాయులు ఓ.వి భాస్కరరావు, ఎన్.ప్రియదర్శని పాల్గొన్నారు.



# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



రుద్రవరం. మండలం, ఎల్లో సింగం ప్రతినిధి )

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని రుద్రవరం మెయిన్ స్కూల్ హెడ్మాస్టర్ లింగమ్మ, స్పెషల్ స్కూల్ హెడ్మాస్టర్ ఉమామహేశ్వరి, ఆర్ నాగులవరం ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ సుదర్శన్ అన్నారు. గురువారం రుద్రవరంలోని గ్రంథాలయం లో జరిగిన58 వ గ్రంథాలయం వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారి జి శౌ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రంథాలయ వారోత్సవాలముగింపు కార్యక్రమం లో వారు మాట్లాడుతూ ఈనెల 14 నుంచి 20 వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు జరిగాయన్నారు. ఇందులో స్వాతంత్ర పోరాటంపై స్వాతంత్ర సమరయోధుల ప్రసంగాలు, పుస్తక పఠనం, మాదకద్రవ్యాలపై అవగాహన, విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారన్నారు. అలాగే విద్యార్థులకు నిర్వహించిన పరుగు పందెం, మ్యూజికల్ షేర్స్, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఈ సందర్భంగా వారు బహుమతులు అందజేశారు. విద్యార్థులు గ్రంథాలయంలో ఉన్నటువంటి పుస్తకాలను ప్రతిరోజు చదవడం ద్వారా విజ్ఞానము పెంపొందుతుందన్నారు. అందువల్ల విద్యార్థులు పుస్తకాలను తప్పనిసరిగా చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పద్మావతమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా 19వ వార్డు టీడీపీ ఇంచార్జి మున్నా కుమార్తె షేక్ అర్షియా జన్మదిన వేడుకలు.



నంద్యాల ( ఎల్లో సింగం ప్రతినిధి )

నంద్యాల 19వ వార్డు టీడీపీ ఇన్‌ఛార్జ్ షేక్ మహమ్మద్ రఫీ (మున్నా) గారి కుమార్తె షేక్ అర్షియా జన్మదిన వేడుకలు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరయ్యారు. అనంతరం మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఎన్ఎండి ఫిరోజ్... అర్షియా చేత కేక్ కట్ చేయించారు. అనంతరం వారు షేక్ అర్షియాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ అర్షియా కు భవిష్యత్తులో మంచి విద్య, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని దేవుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అర్షియాను ఆశీర్వదించారు.



విజయనగరం:: ఎల్లో సింగం న్యూస్

విజయనగరం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఐ వి పి రాజు పుట్టినరోజు సందర్భంగా విజయనగరం శాసనసభ్యులు శ్రీ అధితి గజపతిరాజు శుభాకాంక్షలు తెలిపినారు... జన్మదిన సందర్భంగా ఐవిపి రాజు కు 41 డివిజన్ కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపినారు...

# ఎంపీ నిధులతో నంద్యాల పోలీస్‌శాఖకు బొలెరో నియోవాహనం

## శాంతిభద్రతల నిర్వహణ, పోలీసుశాఖ బలోపేతం కోసం అప్పగింత - నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి





నంద్యాల ఎల్లో సింగం ప్రతినిధి:-

శాంతిభద్రతల నిర్వహణ, నేర నియంత్రణ కోసం, నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షొరాణ్ కు ఒక బొలెరో నియో వాహనాన్ని తన ఎంపీ నిధులతో అందజేయడం జరిగిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.గురువారం నంద్యాల జిల్లా కార్యాలయంలో అనంతరం పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి లాంచనప్రాయంగా జెండా ఊపి బొలెరో నియో వాహనంను ప్రారంభించారు.తదనంతరం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, నంద్యాల జిల్లా ఎస్ పి సునీల్ షోహణ్ లు మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో, పోలీసు అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని బాధితులకు సహాయం అందించడానికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందని, ప్రజా భద్రతను మెరుగుపరచడానికి, పోలీసు శాఖను బలోపేతం చేయడానికి ఈ వాహనాన్ని అప్పగించామన్నారు.ఈ వాహనం ప్రత్యేకంగా పెట్రోలింగ్, చిన్న పిల్లలు, మహిళల భద్రత, అత్యవసర కాల్‌ల కోసం ఏర్పాటు చేయబడిందనీ.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలు, పిల్లల భద్రత కోసం ప్రత్యేకంగా శక్తి యాప్ సేవలను రూపొందించిందనీ, అంటే పాఠశాలలు, కళాశాలలలో పెట్రోలింగ్, ఈవ్-టీచింగ్, లైంగిక వేధింపులు, బలవంతపు బాల్య వివాహం, గృహ హింస బెదిరింపులు తదితరవాటిని, ఈ వాహనాన్ని పోలీసు అధికారులు సంఘటన స్థలానికి వెంటనే చేరుకుని బాధితులకు సహాయం చేయడానికి ఉపయోగిస్తారన్నారు.

# పెదమరికి గ్రామస్తులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

## నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పార్వతీపురం మండలం పెదమరికి గ్రామస్తులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. గురువారం పెదమరికి గ్రామంలో 25 లక్షల సి ఎస్ ఆర్ నిధులతో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర శంకుస్థాపన చేశారు. ముందుగా గ్రామస్తులు పూలమాలలు, వేసి హారతులు పట్టి ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదమరికి గ్రామస్తులకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని ఈ శాశ్వత అంగన్వాడి భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, మరో నెల రోజుల్లో భవన నిర్మాణం పూర్తి చేసుకుని ఇదే భవన ప్రారంభానికి విచ్చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే వరహాల గడ్డ రిజర్వాయర్ నిర్మాణానికి కృషి చేయడం జరుగుతుందని, ఇది జరిగితే ఈ చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన సుమారు 1000 ఎకరాల సాగు భూమికి సాగునీరు అందే అవకాశం ఉందని, దీనికోసం అసెంబ్లీలో కూడా చర్చించడం జరిగిందని, ఈ రిజర్వాయర్ నిర్మాణానికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వము సి ఎస్ ఆర్ నిధులు తెచ్చిన దాఖలాలు లేవని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సి ఎస్ ఆర్ నిధులను తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అలాగే ఇతర కంపెనీలతో కూడా మాట్లాడి వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. పార్వతీపురం నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందడానికి నిరంతరం కృషి చేస్తానని, దీనికి ప్రజల సహాయ సహకారాలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## మూగజీవాల బెడద బంజీరుశాల ఏర్పాటు కోసం ప్రజల డిమాండ్





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి పట్టణంలో మూగజీవాల వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆవుల యజమానులు అధికారుల హెచ్చరికలను పట్టించుకోకపోవడంతో పరిస్థితి రోజు రోజుకూ అధ్వానంగా మారుతోంది. ప్రతి రోజు ఉదయం పాలు తీసిన తర్వాత ఆవులను రోడ్డుపై వదిలేయడం, సాయంత్రం తిరిగి ఇంటికి తీసుకువెళ్లి మళ్లీ బయటకు వదిలేయడం వాళ్లకు సాధారణంగా మారింది.అలాగే రాత్రివేళల్లో ఆవులు రహదారులపై పడుకొని ఉండటంతో వాహనదారులు గుర్తించక ప్రమాదాలు జరుగుతున్నాయి. అటువంటి ప్రమాదాలు బొబ్బిలి పట్టణంలో అనే మార్లు జరిగిన విషయం విధితమే.అలాగే పగటిపూట ఇళ్ల ముందు ఉన్న వ్యర్థాలను తింటూ, అక్కడి సామాగ్రిని అల్లకల్లోలం చేస్తూ ప్రజలను ఇబ్బందికి గురిచేస్తున్నాయి.పలుమార్లు పురపాలక అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడం ప్రజలను ఆగ్రహానికి గురిచేస్తోంది. బహిరంగ ప్రదేశాల్లో ,రోడ్డు పక్కన ఉన్న డస్ట్ బిన్ లో ప్లాస్టిక్, చెత్త తినడం వల్ల మూగజంతువులకు అనారోగ్యం వాటిల్లుతున్నదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య తెలిసినప్పటికీ యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పరిస్థితిని మరింత దిగజార్చుతోంది. చాలా దఫాలుగా పత్రికల్లో అనేక కథనాలు వచ్చినప్పటికీ మార్పు లేకపోవడం ప్రత్యేకంగా గమనార్హం.ఈ నేపథ్యంలో పూర్వకాలంలో ఉన్నట్లుగా బొబ్బిలి పురపాలక అధికారులు బంజీరుశాల ఏర్పాటు చేయాలనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఆవులను బంజీర్‌లో ఉంచి, యజమానులు చలానా చెల్లించి మాత్రమే తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకుంటే ఈ సమస్యకు అరికట్టవచ్చని సూచిస్తున్నారు. ఇప్పటికైనా తక్షణమే పురపాలక అధికారులు స్పందించి సరైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.....

## విజ్ఞాన భాండాగారాలు గ్రంథాలయాలు : బిసి రాజారెడ్డి

**- ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు**

**-ముఖ్య అతిథిగా హాజరైన బిసి రాజారెడ్డి**



బనగానపల్లె,.( ఎల్లో సింగం ప్రతినిధి )

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. బనగానపల్లె గ్రంథాలయంలో 14 నుంచి 20వ తేదీ వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి బిసి రాజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ... నేటి ఆధునిక ప్రపంచంలో గ్రంథాలయాల ప్రాముఖ్యత రోజుకు తగ్గిపోతుండటం ఎంతో బాధాకరమన్నారు. గ్రంథాలయాల పితామహుడు గాడిచర్ల హరి సర్వోత్తమరావు గారు విద్యా వ్యవస్థను బాగు చేయాలనే సదుద్దేశంతో గ్రంథాలయాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందరికీ గ్రంథాలయాల్లో ఉచిత ప్రవేశం కల్పించి అవసరమైన పుస్తకాలు నిల్వ ఉండేలా చూశారన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో గ్రంథాలయాలను విస్మరించి టెక్నాలజీ వైపు మొగ్గు చూపుతూ విజ్ఞానాన్ని దూరం చేసుకుంటుండడం ఆందోళనకరమన్నారు. పుస్తక పఠనం వల్ల శరీరంలోని మెదడు చురుగ్గా పనిచేయడంతో పాటు జ్ఞాపకశక్తిని పెంపొందిస్తుందని, ఆ సమాచారం మనకు జీవితాంతం గుర్తుంటుందన్నారు. నేటి యువత సెల్ ఫోన్ మోజులో పడి సమయాన్ని వృథా చేసుకోవడంతో పాటు అనారోగ్యాలను కొన్ని తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువతతో పాటు విద్యార్థిని , విద్యార్థులు గ్రంథాలయాలను సందర్శించి పుస్తక పఠనాన్ని ఒక అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. బనగానపల్లె పట్టణ నడిబొడ్డున గ్రంథాలయం ఉండడం అదృష్టం అన్నారు. దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరు శీనయ్య మాట్లాడుతూ... 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న అధికారులను అభినందించారు. గ్రంథాలయాలు దేవాలయాలతో సమానమన్నారు. జ్ఞానాన్ని సంబంధించిన గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మధు శేఖర్ పాల్గొన్నారు.

# సత్యసాయి బాబా 100వ జయంతి శతమానోత్సవాల్లో భాగంగా

## మునగచర్లలో ఉచిత పశువైద్య శిబిరం

నందిగామ ఎల్లో సింగం రిపోర్టర్

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి 100వ జన్మదినోత్సవ శతమానోత్సవాలను పురస్కరించుకుని నందిగామ మండలం మునగచర్ల గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. సత్యసాయి సేవాస్ఫూర్తితో సేవా కమిటీ నందిగామ వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్వయంగా సందర్శించి పర్యవేక్షించారు. గ్రామంలోని రైతులు, పశుపోషకులకు మేలుచేసే ఉద్దేశంతో నిర్వహించిన ఈ శిబిరంలో చిన్నపెద్ద పశువులకు ఉచిత వైద్య సేవలు, టీకాలు, పోషకాహార సలహాలు, పశు సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడాయి. శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారి ని సేవా సమితి సభ్యులు, గ్రామస్తులు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "సత్యసాయి బాబా సేవా తత్వం సమాజ శ్రేయస్సుకు మార్గదర్శకం. ఆయన శతజయంతి సందర్భంలో ప్రజలకు,రైతులకు ఉపయోగపడే విధంగా నిర్వహిస్తున్న ఈ పశువైద్య శిబిరం నిజమైన సేవా కార్యక్రమం. పశుసంపద అభివృద్ధి వ్యవసాయ కుటుంబాల ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తుంది. ప్రభుత్వం కూడా రైతులకు అవసరమైన అన్ని విధాలా అండగా నిలుస్తోంది" అని పేర్కొంటూ, పశు వైద్యులను శాలువాతో సత్కరించి మెమంటోలు అందజేయడం జరిగినది. సేవా కమిటీ సభ్యులు గ్రామస్తులకు అందిస్తున్న సేవలను పరిశీలించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు, వైద్య సిబ్బంది చేసిన కృషిని అభినందించారు. కార్యక్రమంలో భగవాన్ శ్రీ సత్యసాయి సేవా కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ పంగులూరి నరసింహారావు,నందిగామ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమతి పిట్టల శ్రీదేవి, వైస్ చైర్మన్ అమ్మినేనిజ్వాలాప్రసాద్,కూటమి నేతలు, స్థానిక నాయకులు, పశువైద్య అధికారులు, సేవా కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మునగచర్ల గ్రామంలో జరిగిన ఈ సేవా శిబిరం భగవాన్ సత్యసాయి బాబా సేవామార్గాన్ని గుర్తుచేసేలా, గ్రామీణ ప్రజలకు ఉపయోగకరంగా నిలిచింది.



# అఖిల భారత సహకార వారోత్సవాల్లో

# 391 మంది రైతులకు చెక్కుల పంపిణీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్

చందర్లపాడు ఎల్లో సింగం రిపోర్టర్

మండలం కోనాయపాలెం గ్రామంలో గురువారం నాడు 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ సందర్భంగా రైతులకు సహాయపడే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను గ్రామ స్థాయిలో అందించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య 3% వడ్డీ రాయితీ పథకం కింద మొత్తం 16 లక్షల 2 వేల 329 రూపాయల విలువైన చెక్కులను 391 మంది రైతులకు,రైతు నేస్తం క్రాప్ లోన్స్ కింద నాలుగురూ లబ్ధిదారులకు 12 లక్షల 50 వేల రూపాయల చెక్కులను నేరుగా అందజేశారు, రైతుల కోసం చేపట్టిన సహకార కార్యక్రమాలు ప్రాథమిక స్థాయిలో ఎలా ఉపయోగపడుతున్నాయో ఈ పంపిణీ మరోసారి చాటి చెప్పింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ. "ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎప్పటికప్పుడు రైతులు ఎదుర్కొనే సమస్యలను అర్థం చేసుకొని, వారికి అవసరమైన ఆర్థిక సాయం ప్రోత్సాహాన్ని అందిస్తూ రైతుపక్షపాత ప్రభుత్వంగా పనిచేస్తోంది. రైతు బలపడితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. సహకార సంఘాలు రైతులకు ఆధారంగా నిలుస్తున్నాయి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం అధికారులు రైతులకు అందుబాటులో ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించారు. గ్రామంలోని పెద్ద సంఖ్యలో రైతు కుటుంబాలు పాల్గొని కార్యక్రమానికి విశేష ఆదరణ లభించింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ వాసిరెడ్డి శివరామకృష్ణ ప్రసాద్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలాప్రసాద్,




వివిధ వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు, రైతులు,రైతు నాయకులు,కూటమి నేతలు,స్థానిక నాయకులు, అధికారులు, సహకార సంఘం ప్రతినిధులు, గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. చెక్కుల పంపిణీతో కోనాయపాలెం గ్రామం సహకార స్ఫూర్తితో కళకళలాడింది.

# నీళ్లు లేక ప్రజలు ఇక్కట్లు చోద్యం చూస్తున్న శాఖ అధికారులు

## మాకు నీళ్లు ఇప్పించండి మహాప్రభో అని వేడుకుంటున్న ప్రజానీకం

## గత 20 రోజులుగా గుక్కెడు మంచినీళ్లు లేక ఇబ్బందులు పడుతున్న మండల ప్రజలు

దేవీపట్నం నవంబర్ 20 (ఎల్లో సింగం ప్రతినిధి)

:అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం పరిధిలో గల మారుమూల గ్రామాలకు సత్య సాయి వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీళ్లు అందించేవారు గత 20 రోజుల నుంచి మంచినీళ్లు అందక పోవడంతో ఇందుకూరుపేట జిల్లా పరిషత్ హై స్కూల్ దగ్గర ఉన్న వాటర్ ట్యాంక్ లో దగ్గరికి ఇందుకూరుపేట జిల్లా పరిషత్ హై స్కూల్ దగ్గర ఉన్న వాటర్ ట్యాంక్ లో దగ్గరికి వచ్చి మంచినీళ్ల కోసం రాత్రనకా పగలనకా తేడా లేకుండా మంచినీళ్లు కోసం వాటర్ ట్యాంకుల వద్ద పడిగాపులు కాస్తున్నారు సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు వచ్చేది వేసవికాలం కావున సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికైనా తక్షణమే స్పందించి ప్రతి గ్రామానికి మరియు కొత్తగా వచ్చినటువంటి ఆర్ అండ్ ఆర్ కాలనీలకు సత్యసాయి వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీళ్లు అందించి ప్రజల దాహార్తిని తీర్చాలని వేడుకుంటున్నారు.




# 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో

# ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ..



నందిగామ ఎల్లో సింగం రిపోర్టర్

పట్టణంలోని స్థానిక గ్రంథాలయం ప్రాంగణంలో గురువారం నాడు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గ్రంథాలయ అభివృద్ధికి పుస్తకాల ప్రాధాన్యతను వివరించారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారుల్లో పాఠనాభిరుచిని పెంపొందించేందుకు గ్రంథాలయ శాఖ నిర్వహించిన వివిధ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థిని%-%విద్యార్థులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్వయంగా బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. "పుస్తకాలు మనసుకు దివిటిలు. భవిష్యత్ తరాలు జ్ఞానం వైపు నడవాలంటే ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో గ్రంథాలయాలు చైతన్య కేంద్రాలుగా నిలవాలి. నందిగామ గ్రంథాలయం మరింత అభివృద్ధి చెందేందుకు అవసరమైన సహాయం అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని పేర్కొన్నారు. గ్రంథాలయ వారోత్సవాలు యువతలో జ్ఞానవృద్ధిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆమె అభినందించారు. అధికారులు చేసిన కృషిని ప్రశంసిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో కూడా పుస్తక పఠనాన్ని ప్రోత్సహించేలా మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ బండారు హనుమంతరావు, జిల్లా మాజీ గ్రంథాలయ డైరెక్టర్ రాటకొండ కోటేశ్వరరావు, కూటమి నేతలు, గ్రంథాలయ అధికారులు, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈనెల 22 లోగా ఉపాధి కూలీల ఈ కేవైసీ పూర్తి చేయాలి..

## ఫీల్డ్ అసిస్టెంటెట్లు..టెక్నికల్ అసిస్టెంట్లుల సమావేశంలో ఉపాధి హామీ ఏపీఓ ఎం. సత్యవతి

రాజాం.వంగర. ఎల్లో సింగం

.ఈనెల 22లోగా ఉపాధి కూలీల ఈ కేవైసీ పూర్తి చేయాలని ఉపాధి హామీ ఏపీ ఓ .ఎం. సత్యవతి అన్నారు. గురువారం మండల పరిషత్ లో ఫీల్డ్ అసిస్టెంట్లకు, టెక్నికల్ అసిస్టెంట్లుకు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ ఉపాధికూలీలకు ఈ కేవైసీ శత శాతం నమోదయ్యేలా చూడాలన్నారు. ప్రతి కుటుంబానికి 100 రోజులు పని కల్పించి, శత శాతం పని పూర్తి అయ్యేలా విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లు చూడాలన్నారు. చనిపోయిన ,శాశ్వతంగా వలస వెళ్లిన కూలీల పేర్లు తొలగించాలన్నారు. తొలగించిన వారి పేర్లు సచివాలయంలో ప్రదర్శించి అభ్యంతరాలను సచివాలయానికి తెలపాలన్నారు.కొత్తగా జాబ్ కార్డులు కావలసినవారు ఈనెల22 న గ్రామాల్లో జరిగే గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రంథాలయ వారోత్సవాలకు అనూహ్య స్పందన ముఖ్య అతిథిగా కోటప్రోలు కృష్ణ



**ఏలూరు జిల్లా ముదినేపల్లి ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి::::**
ఏలూరు జిల్లా బి.జే.పీ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ మాట్లాడుతూ విద్యార్థి దశనుండి మానవుని జీవన మనుగడకు పూర్వికులు, అవలంభించిన పద్ధతులు,జీవన సరళి,మనకు విద్యా, జీవన వికాసానికి, ఎన్నో రకాలుగానూ,జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి,ఉన్నతంగా జీవించటానికి,ఎంతో దోహదపడుతుందని,ప్రపంచ దేశాలలో అన్ని రకాల భాషలో గ్రంధాలయ సంస్థలుమేధావులు వారి ప్రయోగాలు అన్నీ కూడా విపులంగా వివరించి పుస్తకాల రూపేణా ప్రజలకు తెలియజేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని,సామాన్య మానవుడు నుండి,నాయకులు,అత్యాత్మిక,ప్రయోగాత్మక విషయాలు, విపులముగా తెలుసుకోవటానికి గ్రంధాలయాలు ప్రముఖ పాత్ర పోషిస్తూన్నాయని కోటప్రోలు కృష్ణ అన్నారు. సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ ముదినేపల్లిలో గ్రంథాలయ వారోత్సవాలకు అనూహ్య స్పందన లభించిందని సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ అన్నారు. 58వ గ్రంథాలయ వారోత్సవాలు ముదినేపల్లి గ్రేడ్-3 శాఖ గ్రంధాలయంలో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారం రోజులపాటు పాఠశాల విద్యార్థులు , మహిళలు వివిధ కార్యక్రమాల ద్వారా పోటీల్లో పాల్గొనడం , వివిధ రంగాలకు చెందిన వ్యక్తుల సందేశాలు ఉత్తేజానిచ్చాయన్నారు. క్రమం తప్పకుండా వారోత్సవాల్లో పాల్గొని పోటీల్లో విజేతలకు ప్రశంసాపత్రాలు , బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ఎం శ్రీదేవి , బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ , గణిత ఉపాధ్యాయులు కొత్తూరు సుబ్బయ్య , ఉపసర్పంచ్ ఈడే సుధాకర్ , బిజెపి మండలపార్టీ అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి , మీసాల సత్యనారాయణ , మొవ్వ ఫణి , జడ్పీ ఉన్నత పాఠశాల , గౌతమ్ , ఇండోసాక్సన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ బాల, బాలికల వసతిగృహంపై ఎస్.టి కమిషన్ చైర్మన్ ఆకస్మిక తనిఖీ



**రంపచోడవరం నవంబర్ 20 (ఎల్లో సింగం ప్రతినిధి):**
రాజమండ్రి గిరిజన సంక్షేమ బాలుర వసతిగృహానికి రాష్ట్ర ఎస్.టి కమిషన్ చైర్మన్ శ్రీ సోళ్ళ బొజ్జిరెడ్డి గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో ప్రస్తుతం సుమారు 450 మంది విద్యార్థులు నివసిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సమస్యలను నేరుగా చైర్మన్ గారికి వివరించారు.విద్యార్థులు మాట్లాడుతూ చాలా చిన్న గదుల్లో గుమికూడి ఉండాల్సి వస్తోందని, గదుల కొరత వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అదేవిధంగా బాత్రూములు తక్కువగా ఉన్న కారణంగా వారి దైనందిన జీవనంలో ఇబ్బందులు ఎక్కువయ్యాయని వివరించారు.విద్యార్థుల సమస్యలను శ్రద్ధగా విన్న చైర్మన్ గారు, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొంటానని తెలియజేశారు.తనిఖీ అనంతరం చైర్మన్ గారు స్వయంగా మాకు భోజనం వడ్డించి, మాతో కలిసి భోజనం చేయడం మాకు చాలా ఆనందాన్ని కలిగించిందాని విద్యార్థులు తెలియజేశారు.

# మావోయిస్టు అగ్రనేత హిడ్మా ఎన్‌కౌంటర్‌లో మృతి

### సొంత గ్రామం పువర్తిలో కన్నీరుమున్నీరైన కుటుంబ సభ్యులు



**రంపచోడవరం నవంబర్ 20(ఎల్లో సింగం ప్రతినిధి):**
అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత హిడ్మా మృతి చెందాడు. సుమారు రెండున్నర దశాబ్దాలకు పైగా అడ్డదారుల్లో విప్లవోద్యమంలో చురుగ్గా పనిచేసిన హిడ్మా దుర్మరణంతో ఎర్రదళాలకు గట్టి దెబ్బ తగిలినట్టుగా భావిస్తున్నారు.ఎన్‌కౌంటర్ అనంతరం రంపచోడవరం ఏరియా ఆస్పత్రిలో హిడ్మా, ఆయన భార్య రాజక్క మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించినట్టు పోలీసులు తెలిపారు. అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు ఛత్తీస్‌గఢ్ తరలించి అప్పగించారు.పువర్తి గ్రామంలో విషాదఛాయలుహిడ్మా స్వస్థలం అయిన ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లా పువర్తి గ్రామం వద్ద అంత్యక్రియలు మంగళవారం నిర్వహించారు. ఆయన మృతదేహం గ్రామానికి చేరుకోవడంతో తల్లి, సోదరి, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. గ్రామమంతా విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు హిడ్మాకు చివరి వీడ్కోలు పలికితే, గ్రామస్తులు కూడా పెద్ద ఎత్తున హాజరయ్యారు. అడవుల మధ్య నిశ్శబ్ద వాతావరణంలో

## యువత చెడువ్యసనాలకు బానిస అవద్దు సిఐ




**రాజాం ఎల్లో సింగం**
విద్యార్థులు విద్యపైనే దృష్టి పెట్టాలని, డ్రగ్స్ వంటి మత్తుపదార్థా లకు బానిసకావొద్దని సిఐ కె. అశోక్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చెడు మార్గాలకు బానిస అయితే జీవితం చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. అదే విధంగా వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. అతివేగండ్రైవింగ్ చట్టరీత్యా నేరం అంతేకాదు.. ప్రమాదకరమైనదని కూడా . హెల్మెట్ లేకుండా ప్రయాణాలు చేయరాదని ఆయన అన్నారు. అదే విధంగా . తోటి విద్యార్థిని గౌరవించి, చక్కగా ఆదర్శంగా ఉండాలని అన్నారు ఈకార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ సూర్యారావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**ఎల్లో సింగం న్యూస్ హొళగుంద నవంబర్ 20**
ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు హొళగుంద తాసిల్దార్ నిజాముద్దీన్ అన్నారు ఈ సందర్భంగా మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలోప్రజలు తమ ఫిర్యాదులను వినిపించడానికి మరియు ప్రభుత్వ పరిపాలన నుండి సకాలంలో ప్రతిస్పందన మరియు పరిష్కారాన్ని నిర్ధారించుకోవడానికి అందుబాటులో మరియు సమర్థవంతమైన వ్యవస్థను అందించడం పౌరులు వ్రాతపూర్వక పిటిషన్లను సమర్పించాలన్నారు వారి సమస్యలను వివరించడానికి అధికారులతో నేరుగా తమతో సంభాషిస్తారన్నారు ఇవి తరచుగా భూ వివాదాలు, స్థానిక సమస్యలు మరియు ప్రజా సేవలకు సంబంధించినవి.పౌరులు తరచుగా వెబ్ పోర్టల్‌లను ఉపయోగించవచ్చు లేదా వారి ఫిర్యాదులను సమర్పించడానికి స్వయంగా హాజరు కావచ్చు అని తాసిల్దార్ నిజాముద్దీన్ తెలిపారు

## రెండు ఎన్కౌంటర్ లో స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించిన ఏపీ డిజిపి హరీష్ కుమార్ గుప్తా



**రంపచోడవరం నవంబర్ 20 ఎల్లో సింగం ప్రతినిధి):**
మారేడుమిల్లి ఎన్కౌంటర్ సంబంధించి ఈరోజు రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా రంపచోడవరం విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ రెండు రోజుల ఆపరేషన్ సంభవ్ లో 13 మంది మావోయిస్టులు మృతి చెందారు, సుమారు 50 మందిని అరెస్టు చేశాం..ఇద్దరు ప్రధాన మావోయిస్టులు హిడ్మా, టెక్ శెంకర్ లు ఎన్కౌంటర్ చేయడం మా ప్రధాన సక్సెస్..2026 మార్చి లోపు మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్రం టార్గెట్ ఇచ్చింది..
ఈ ఏడాది జూన్ లో ఒక ఎన్ కౌంటర్ చేశాం.
మావోయిస్టులు లొంగిపోవాలని అప్పుడే హెచ్చరించాము.
ఆపరేషన్ సంభవ్ ఇంకా కొనసాగిస్తాం.
దేవ్ జీ ప్రస్తుతం మా అదుపులో లేదు
ఏపీని మావోయిస్టు రహిత రాష్ట్రంగా మారుస్తాం
మావోయిస్టులు షెల్టర్ కోసం జనంలోకి వచ్చారు.
ఎన్కౌంటర్ ఘటనల తో ప్రజలెవరూ భయాందోళన చెందవద్దు..

## భక్తులతో కిటకిటలాడిన దేవరగట్టు



**ఎల్లో సింగం న్యూస్ హొళగుంద అక్టోబర్ 20**
రాష్ట్రంలోని ఎంత ప్రసిద్ధిగాంచిన శ్రీ మాల మల్లేశ్వర స్వామి దేవరగట్టు లో అమావాస్య సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయని ఆలయ అర్చకులు పంప స్వామి మహేష్ స్వామి లు అన్నారు ఈ సందర్భంగా గురువారంఅమావాస్య శ్రీ మళమాల్లేశ్వర స్వామి వారికి అభిషేకం బిల్వ అర్చన బండారు అర్చన అమ్మా వారికి కుంకుమ అర్చన ఆకు పూజ తదితర విశిష్ట పూజలు నిర్వహించారు కార్తీకమాసం ఆఖరి రోజు సందర్బంగా మహిళలు దీపాలు అంటించారు భక్తితో చిన్నరాలు కుంకుమ బండారు అట్టిస్తూ మెక్కాళ పై మెట్లు ఎక్కారు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ తరఫున అన్నదాన్నం ఏర్పాటు చేశారు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్ ను సత్కరించిన

### పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్ ను పార్వతీపురం నియోజకవర్గ శాసనసభ్యులు బోనెల విజయచంద్ర గురువారం మర్యాదపూర్వం కలుసుకున్నారు. ముందుగా పార్వతీపురం మండలం నర్సిపురం ఎమ్మెల్యే స్వగ్రామంలో ఘనంగా స్వాగతం పలికారు. చైర్మన్ కు పూలమాలవేసి స్వాగతం పలికారు. అనంతరం పార్వతీపురం పట్టణం లో గల బైపాస్ రోడ్ లో నూతనంగా నిర్మించిన ప్యాలెస్ లో కమిషన్ చైర్మన్ ను ఎమ్మెల్యే విజయ్ చంద్ర మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మొదటిసారిగా మన్యం జిల్లాకు విచ్చేసిన కె ఎస్ జవహర్ ను ఎమ్మెల్యే విజయచంద్ర శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి

# జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ జర్నలిస్ట్ డే వేడుకలు

- **భద్రాద్రి జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్న కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు**
- **జర్నలిస్టుల వృత్తి కత్తిమీద సాము లాంటిది : కొత్తగూడెం స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు.**
- **జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలి : కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి.**
- **వాట్సప్ వార్తలకు ఎవరు స్పందించవద్దు జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రత్న కుమార్.**






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పిఆర్ ఫంక్షన్ హాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నవంబర్ 19 న అంతర్జాతీయ జర్నలిస్ట్ దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు , కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొన్నారు .ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ అంతర్జాతీయ జర్నలిస్ట్ డే వేడుకలు జరుపుకోవటం ప్రతి ఒక విలేకరి బాధ్యత,తమ విధులను నిర్వర్తిస్తూ ప్రాణాలను అర్పించిన జర్నలిస్టుల జ్ఞాపకాలకు గుర్తుగా ఈ రోజును జరుపుకుంటారు. జర్నలిజం అనేది కత్తి మీద సామూలాంటిదని పేర్కొన్నారు. జిల్లా నలుమూలల నుంచి డిస్టిక్ రిపోర్టర్స్ ను ఒక్కటిగా చేసి క్లబ్ ఏర్పరచడం అనేది చాలా గొప్ప విషయం అని జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రత్నకుమారును, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అభినందించినారు..ప్రజల సమస్యలను ప్రభుత్వం అధికారులు దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కార మార్గాన్ని చూపించే ఏకైక వ్యక్తి జర్నలిస్టు అని అన్నారు.అవసరమైన సమాచారాన్ని అందించే బాధ్యత వారిపై ఉంది. అందువల్ల వారి ప్రయత్నాలను గుర్తించడానికి ఒక రోజు ఉండటం చాలా ముఖ్యం అని తెలిపారు. ఈ సందర్భంగా సెకండ్ క్లాస్ అదనపు మెజిస్ట్రేట్ రాజమల్లు మాట్లాడుతూ ఇంతమంది జిల్లా స్టాఫ్ రిపోర్టర్లను ఏర్పాటు చేసి ఒక తాటిపైకి తీసుకురావడం అభినందనీయమని భారత రాజ్యాంగంలోని ఫోర్త్ పిల్లర్ గా ఉన్న జర్నలిస్టులు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో కృషి చేస్తున్న జర్నలిస్టులకు అభినందనలు తెలియజేసిన రాజమల్లు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రత్న కుమార్ ను అభినందించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్ మాట్లాడుతూ సంస్థ నుంచి ,ప్రభుత్వం నుంచి గాని పత్రిక రంగంలో పనిచేస్తున్న చాలామంది జర్నలిస్టులకు వేతనాలు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పూట గడవని పరిస్థితి ఉన్న ఎందరో నిజాయితీ పరులైన విలేకరులు ఉన్నారు. అనారోగ్య సమస్యలు వస్తే కనీసం హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ కూడా ప్రభుత్వం అమలు చేయడం లేదు. ప్రతి జర్నలిస్టుకు హెల్త్ పాలసీ ప్రభుత్వం అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రతి జర్నలిస్ట్ కూడా పత్రిక రంగంలో రాణించాలంటే నేటి మెలకువలు నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. వాట్సాప్ లలో వచ్చిన వార్తలను ప్రచురించకుండా సొంత కంటెంట్తో వార్తలు తయారుచేసి విలువలను పెంచాల్సిందిగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్లను కోరినారు. అందరం ఏకతాటిపై ఉంటూ ఒకరికి ఒకరు తోడుగా ఉండాల్సిన అవసరం ఉన్నదని ఎందరో మహానుభావులు ప్రెస్ క్లబ్బును విచ్చినం చేయాలని చూస్తున్నారని ఎవరిని అడిగి ప్రెస్ క్లబ్ ను పెట్టుకోవాల్సిన అవసరం లేదని నీతి నిజాయితీతో ఉంటూ ప్రతి జర్నలిస్టుకు అండగా ఉంటూ ముందుకు వెళ్లడమే నా కర్తవ్యం అని ఎవరెన్ని కుతంత్రాలు పన్నిన ఏమి చేసేది లేదని ఏమి చేయలేరని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్న కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో 42 మంది జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు ను శాలువాతో సన్మానించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ మెమొంతో ను అందజేయడం జరిగింది అనంతరం అందరూ కలిసి చికెన్ బిర్యానీ తో విందు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వి 5 న్యూస్ ఛానల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డొంకన చంద్రశేఖర్ కు డిసెంబర్లో హైదరాబాదులో అవార్డు అందుకోబోతున్న సందర్భంగా ముందుగా చంద్రశేఖర్ ను ఘనంగా సన్మానించిన జిల్లా ప్రెస్ క్లబ్. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ కార్యదర్శి సతీష్ జిల్లా ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ముత్యాల రాజేష్ జిల్లా ప్రెస్ క్లబ్ ట్రెజరర్ శెట్టి గోపి, ప్రెస్ క్లబ్ జిల్లా కమిటీ సభ్యులు బరిగెల భూపేష్ కుమార్ , వి.నాగయ్య, బి సాయి కౌశిక్ ,కత్తి బాలకృష్ణ, ఫాల్గుణ, ఎస్డి నూర్ రబ్బాని, ఎస్ ప్రవీణ్, వాసు, దుర్గాప్రసాద్, పోలయ్య, సిహెచ్ అపర్ణ, ఆర్ నవీన్, బి మనోజ్ కుమార్,లెనిన్, రంజిత్ ఆనంద్, బి సందీప్, ఎం మహేష్ కుమార్, మోహన్ బాబు, నరేష్ సిపిఐ జిల్లా నాయకురాలు బరిగెల సంపూర్ణ, పద్మలత, జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ బాసిత్, టాటా ఏఐఏ ఇన్సూరెన్స్ కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ జక్కుల సతీష్ ,కమల రాణి కొచ్చెర్ల. టాటా ఏ ఐ ఏ సీనియర్ బిజినెస్ అసోసియేట్.(లీడర్)కొత్తగూడెం బ్రాంచ్. అశ్వరావుపేట దమ్మపేట మణుగూరు భద్రాచలం చర్ల సుజాతనగర్ బూర్గంపాడు అన్నపురెడ్డిపల్లి చంద్రుగొండ కొత్తగూడెం నుండి జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు పలు పత్రికలలో పనిచేస్తున్న రిపోర్టర్లు మహిళా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# వీరనారీ ఝాన్సీ లక్ష్మీబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

### - నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి



ప్రతి విద్యార్థిని వీరనారి ఝాన్సీ లక్ష్మి బాయ్ ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు.ఆంధ్ర విద్యార్థి సంఘం (AVS) ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలంలో శ్రీ రాజరాజేశ్వరి స్కూల్లో వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి నిర్వహించారు.ముఖ్య అతిథిగాపాల్గొన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఇంటినుండి దేశం వరకు అభివృద్ధి చెందాలన్నా క్రమశిక్షణతో ఉండాలని, అది ఒక మహిళ వలన సాధ్యం అవుతుందని, వీరనారి పరాక్రవంతురాలైన ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని జరుపుకోవడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో గడివేముల రాజరాజేశ్వరి స్కూల్ కరెస్పాండంట్ రామేశ్వరరావు, ఆంధ్ర విద్యార్థి సంఘం స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తురకా ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమ్మరి నాగరాజు, అపుస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు సుధాకర్, అపుస్మా జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి, అనురాధ, %ూాఎూ% పాణ్యం నియోజకవర్గం కన్వీనర్ నాగ శంకర్, నగర కార్యదర్శి సుమంత్, నంద్యాల నియోజకవర్గం కన్వీనర్ హేమంత్, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు. దేశ భక్తి ఉట్టి పడేలా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన విద్యార్థినులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి బహుమతులు అందించారు.

# గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



భద్రాద్రికొత్తగూడెం జిల్లా (ఎల్లో సింగం ప్రతినిధి:
58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి.వీరబాబు ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, టిపిసిసి జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ,విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రంథాలయాలను అధునాతనంగా తీర్చిదిద్దుతున్నారని, క్రమశిక్షణగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని , అలాగే సమాజంలో ఆదర్శంగా నిలవలన్నారు.ఈ కార్యక్రమంలో జల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవిప్రసన్న, లైబ్రరీయన్స్ కరుణ కుమారి,నవీన్,మృదుల తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల భక్తులకు పాలు బ్రెడ్ పంపిణీ: జగన్నాథం.



తిరుచానూరు (ఎల్లో సింగం)

శ్రీ పద్మావతి అలివేలు మంగమ్మ కార్తీక బ్రహ్మోత్సవాలలో భక్తులకు పాలు బ్రెడ్ లను వారాహి డెవలపర్స్ బాబ్జీ ఆధ్వర్యం లో తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగన్నాథం మాట్లాడుతూ తిరుచానూరు లో జరిగే పద్మావతి అమ్మ వారి కార్తీక బ్రహ్మోత్సవాలలో ప్రతిరోజు భక్తులకు పాలు బ్రెడ్డు లను అందజే ఇస్తున్నామని సమస్త సభ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేస్తున్నామని అమ్మవారి సన్నిధిలో భక్తులకు ఇలాంటి సేవలు అందించేందుకు అందరికీ ఆసక్తిని అమ్మవారు అందించాలని కోరుకుంటూ అందరూ బాగుండాలి అందులో నేనుండాలి , అన్నారు. ఈ కార్యక్రమంలో జైపాల్ , చంద్రమౌళి, అభయ హస్త గోవింద సేవ మండలి సభ్యులు మరియు జగన్నాథం కుటుంబ సభ్యులు మున్సిపల్ పార్కు పతాంజలి యోగ బృందం పాల్గొని ఈ పంపిణీ కార్యక్రమాన్ని శ్రీ పద్మావతి అమ్మవారి ఆశీస్సులతో విజయవంతంగా చేస్తున్నామని తెలిపారు.

## పోలి పాడ్యమి స్నానాలు....
## భక్తులతో పోటెత్తిన భైరవసాగరం...



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి పట్టణంలో ఉన్న స్థానిక భైరవ సాగరంలో శుక్రవారం తెల్లవారు జాము నుండి భక్తులు పోలి పాడ్యమి సందర్భంగా అధిక సంఖ్యలో హాజరై స్నానాలు ఆచరించారు. అరటి తెప్పలలో నెయ్యి దీపాలు వెలిగించి నీటిలో వదిలారు. అనంతరం దేవాలయాలకు వెళ్లి దర్శించుకున్నారు.అనంతరం బ్రాహ్మణులకు స్వయం పాకాలు అందజేశారు...

# ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లో నిర్మాణాలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఫోకస్

- ◆ఏపీఐఐసీ అధికారులతో ఎమ్మెల్యే దగ్గుపాటి సమీక్ష
- ◆చిన్న తరహా పరిశ్రమల వారికి అన్ని సౌకర్యాలు ఉండాలి
- ◆ఎక్కువ మందికి ఉపాధినిచ్చే విధంగా దృష్టి సారించాలన్న ఎమ్మెల్యే





అనంతపురం ఎల్లో సింగం ప్రతినిధి:-

ఇటీవల అనంతపురం నగరంలో శంకుస్థాపన జరిగిన ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లో నిర్మాణాలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఫోకస్ చేశారు. నగరంలోని సిరికల్చర్ కార్యాలయ ఆవరణంలో ఈనెల ఫ్లాంటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. మొత్తం 4ఎకరాల విస్తీర్ణంలో 16 కోట్లతో ఇక్కడ పార్క్ ఏర్పాటు చేసేలా ప్రణాళికలు చేశారు. ఈనేపథ్యంలో ఇక్కడ భవనాల నిర్మాణాలపై ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఆర్.అండ్.బి అతిథి గృహంలో ఏపీఐఐసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అక్కడ ఎలాంటి భవనాలు నిర్మిస్తున్నారన్న దానిపై ఆరా తీశారు. చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసే వారికి అన్ని సౌకర్యాలు ఉండాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. అలాగే ఉన్న స్థలాన్ని సద్వినియోగం చేసుకుని నిర్మాణాలు చేపట్టాలన్నారు. వీలైనంత ఎక్కువ మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చేలా చూడాలన్నారు. దీంతో పాటు పలు అంశాలపై అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనలు చేశారు. ఈ సమీక్షలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నాగ కుమార్, టెక్నికల్ ఆఫీసర్ దేవకాంతమ్మ, అధికారులు విశ్వ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాల్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

## రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రౌతు

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

గ్రంథాలయాలని విద్యార్థులందరూ చక్కగా సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రౌతు రామమూర్తి నాయుడు అన్నారు. బొబ్బిలి నియోజకవర్గ పరిధిలో గల బాడంగి గ్రంథాలయాధికారి ఆర్. దుర్గాప్రసాద్ మరియు ఉపాధ్యాయులు బాడంగి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు వై రవిబాబు ఆధ్వర్యంలో నవంబర్ 14 నుండి 20 వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. నిర్వహించిన వివిధ కార్యక్రమాలు మరియు విద్యార్థిని విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు.గురువారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రౌతు రామమూర్తి నాయుడు, బాడంగి గ్రామ సర్పంచ్ కండి రమేష్, ఎంఈఓ రాజేశ్వరి, జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ ఎం దత్తి సత్యనారాయణ, దాలి నాయుడు లు సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలతో అలంకరించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖులు మాట్లాడుతూ గ్రంధాలయాలు అందరూ ఎలా వినియోగించుకోవాలి అనే అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు.బాడంగి గ్రంథాలయంలో వారోత్సవాలు భాగంగా వివిధ రకాల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రౌతు రామమూర్తి నాయుడు చేతుల మీదుగా బహుమతులను ప్రశాంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రౌతు రామమూర్తి నాయుడు మాట్లాడుతూ గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులు గ్రంధాలయంలో ఉన్నటువంటి పుస్తకాలను ప్రతిరోజు చదవడం ద్వారా విజ్ఞానము పెంపొందుంతుందన్నారు. అందువల్ల విద్యార్థులు పుస్తకాలను తప్పనిసరిగా చదవాలన్నారు. గ్రంథాల యాల ప్రాముఖ్యత రోజు రోజుకు తగ్గి పోతుండటం ఎంతో బాధాకరమన్నారు. గ్రంధాలయాల పితామహుడు గాడిచర్ల హరి సర్వోత్తమరావు విద్యా వ్యవస్థను బాగు చేయాలనే సదుద్దేశంతో గ్రంధాలయాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు.చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందరికీ గ్రంధాలయాల్లో ఉచిత ప్రవేశం కల్పించి అవసరమైన పుస్తకాలు నిల్వ ఉండేలా చూశారన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో గ్రంధాలయాలను విస్మరించి టెక్నాలజీ వైపు మొగ్గు చూపుతూ విజ్ఞానాన్ని దూరం చేసు కోవడం ఆందోళనకరమని అన్నారు. పుస్తక పఠనం వల్ల శరీరంలోని మెదడు చురుగ్గా పనిచేయడంతో పాటు జ్ఞాపకశక్తిని పెంపొందిస్తుందని,ఆ సమాచారం మనకు జీవితాంతం గుర్తుంటుందన్నారు. నేటి యువత సెల్ ఫోన్ మోజులో పడి సమయాన్ని వృధా చేసుకోవడంతో పాటు



అనారోగ్యాలను కొన్ని తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువతతో పాటు విద్యార్థిని , విద్యార్థులు గ్రంథాలయాలను సందర్శించి పుస్తక పఠనాన్ని ఒక అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. బనగానపల్లె పట్టణ నడిబొడ్డున గ్రంథాలయం ఉండడం అదృష్టం అన్నారు. దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరు శీనయ్య మాట్లాడుతూ... 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న అధికారులను అభినందించారు. గ్రంథాలయాలు దేవాలయాలతో సమానమన్నారు. జ్ఞానాన్ని సంబంధించిన గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.బాడంగి గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బాడంగి గ్రంథాలయంలో నవంబర ఉద్యోగాలు సాధించిన మా గ్రంథాలయ విద్యార్థిని చింతాడ నిర్మలకు చిరు సత్కారంతో జ్ఞాపిక అందించడంతో పాటు ఉపాధ్యాయునిగా నియమితులైన మరో విద్యార్థి రాజుకి చిరు సత్కారం చేయడం జరిగింది.అలాగే గ్రంథాలయాభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించే ప్రజాప్రతినిధులకు,అధికారులకు, ఉపాధ్యా యులకు పుస్తక పంపిణీ నిర్వాహకులకు చిరు సత్కరాలను నిర్వహించారు.ముఖ్య అతిధి గా హాజరైన గ్రంధాలయ పరిషత్ సభ్యులు రౌతు రామమూర్తి నాయుడు గ్రం ధాలయానికి అవసరమైన మౌలిక సదుపా యాలు కల్పించేందుకు గ్రంధాలయ పరిషత్ సమావేశంలో చర్చిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, గ్రామ ప్రజలు, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు...



ఏలూరు జిల్లా ముదినేపల్లి:ఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ ని అన్నపూర్ణగాను, రైతుని,అన్నలాగా,రాజులాగా దేశం చూస్తోందన్న కామినేని గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ 2వ విడత కార్యక్రమాన్ని రాష్ట్ర పౌరసరఫరాల మరియు వినియోగదారుల శాఖమాత్యులు నాదెండ్ల మనోహర్ , జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రిసెల్వి , సివిల్ సప్లయ్స్ ఏం.డీ. ఢిల్లీ రావు తో కలిసి అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు రైతుల కళ్ళల్లో సంతోషాలు చూడటానికే మా ప్రభుత్వం ఉందని దానికి అనుగుణంగానే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యేనలేని కృషి చేస్తూ,పి.ఏం. మోడీ,సీ.ఏం చంద్రన్న,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రజల సమస్యలు తెలుసుకొంటూ, మీ సమస్యలను ప్రభుత్వానికి తెలియ చేస్తూ, జనరంజక పాలనను అందిస్తున్నామని తెలిపారు. ఇటీవల వచ్చిన తుఫాన్ కారణంగా వరి పొలాల రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని వారికి అండగా నిలబడుతూ ధాన్యం పరిస్థితి ఎలా ఉన్న ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేసి రైతన్న కంట కన్నీరు తుడుస్తామని అన్నారు. మనం రైతును ఒక అన్న లాగా ఒక రాజు లాగా కొలుస్తున్నామని మన రైతుల వల్లే ఆంధ్రప్రదేశ్ ను అన్నపూర్ణ గా మన దేశం చూస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.డీ.ఎ. నాయకులు, ప్రజాప్రతినిధులు, అగ్రికల్చర్ మరియు వివిధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ బాలల హక్కుల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా బాలలకు పుస్తకాలు పంపిణీ



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

పార్వతీపురం మన్యం జిల్లా, పార్వతీపురం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు మరియు కళింగ వైశ్య సంఘం సభ్యులు డా. బోటు రామకృష్ణ (%చీ+ూ%) ఆధ్వర్యంలో (20-11-2025) తేదిన ప్రపంచ బాలులు హక్కుల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా కొత్తవలస చివరన ఉన్న ఆశాజ్యోతి ఆశ్రమంలో ఆశ్రమం పిల్లలకు పుస్తకములను అందజేశారు.

డా. బోటు రామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబరు 20న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. బాలల హక్కుల గురించి ప్రజల్లో అవగాహన కలిగించి, పిల్లలు తమ భావాలను, సమాచారాన్ని పంచుకోవడాన్ని, పరస్పర అవగాహనను పెంచుకోవాలన్న ఉద్దేశ్యంతో ఈ దినోత్సవం నిర్వహించబడుతోంది అని తెలియజేశారు.

# హనుమంత వాహనసేవలో పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

తిరుపతి( ఎల్లో సింగం)

తిరుచానూరు వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ రోజు హనుమంత వాహన సేవలో తుడా చైర్మన్, తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయ మాడ వీధులకు చేరుకున్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఆలయ అధికారులు సాదర స్వాగతంపలికారు. అనంతరం అర్చకులను, ఆలయ సేవా సిబ్బందిని,



వాలంటీర్లను ఆత్మీయంగా పలకరించి వారి సేవలను అభినందించారు.భక్తుల సౌకర్యాల కోసం చేసిన ఏర్పాట్లను దివాకర్ రెడ్డి ప్రశంసించారు. ఆలయ ప్రాంగణం మొత్తం అలంకరణలతో, వెలుగులతో, భక్తులతో బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక శోభను చేకూర్చాయి.ఈ సందర్భంగా భక్తులు, సేవకులు, వాలంటీర్లు దివాకర్ రెడ్డి కలిసి ఫోటోలు దిగారు.